# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 228 | బుధవారం 28 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# చూసుకుందాం.. రండి!



- బిడ్డా! నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా?
- కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్
- నేనే సీఎం.. నేనే పీసీసీ చీఫ్... నువ్వు మొగోడివైతే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటైనా గెలవాలంటూ సవాల్
- జైల్లో మగ్గినప్పటికీ ఎవరికీ లొంగకుండా నిన్ను... నీ అయ్యను... నీ బావను... బొందపెట్టి సీఎం కుర్చీలో కూర్చున్నానని వ్యాఖ్య
- ఈ కుర్చీ తనకు ఉందంటే అది కార్యకర్తల త్యాగం... పోరాట ఫలితమేనన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ చేసిన తప్పులను తమ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారన్న ముఖ్యమంత్రి
- కృష్ణా నగర్‌లో ఏదైనా బ్రోకర్ దందా పెట్టుకుంటే వ్యాపారం బాగానే నడుస్తుందంటూ చురక
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

చేవెళ్ల

నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు అమలు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ మనిషివా.. మానవ రూపంలో ఉన్న మృగానివా? అని సూటిగా ప్రశ్నించారు. చేవెళ్ల కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నారు. 'నీళ్ల ముసుగులో భారీ దోపిడీ జరిగింది. మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత నేను తీసుకుంటా. ఏ ఆడబిడ్డ కళ్లలో కట్టెల పొయ్యితో నీళ్ళు రావొద్దని.. రూ.500కే గ్యాస్ సిలెండర్ అందిస్తున్నాం. పథకాలు రాలేదని బాధపడోద్దు. ఎమ్మార్వో, ఎంపీడీవో దగ్గరకు వెళ్ళి ఉచిత విద్యుత్ పథకం, రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందించే పథకం అందివ్వాలని కోరుతున్నా. కార్యకర్తలు కష్టపడితేనే మేము నాయకులం అయ్యాం. 14 ఎంపీలను గెలిపించే బాధ్యత మనది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించే బాధ్యత నాది. 5 మంది సభ్యులతో ఇందిరమ్మ కమిటీతో పథకాలు అమలు చేస్తాం. ... అధికారం వచ్చిన తర్వాత కార్యకర్తలను మరిచిపోతారనీ అంటారు. నేను మాత్రం కార్యకర్తల కోసం పనిచేస్తా. జిల్లాలు, నియోజకవర్గాల్లో తిరుగుతా. బీజేపీ చెబుతున్న గుజరాత్ మోడల్ అంటే ఎంటి?. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నారు ఏమైంది?. మా ఊర్లో వడ్లు కొనేవారు లేదు. తాండూరులో కందులు కొనేవాళ్లు లేరు. గుజరాత్ మోడల్ అంటే ప్రభుత్వాలు పడగొట్టడమా!. ఎన్నికలు వస్తె బీజేపీ నేతలు ఈడి, సీబీఐలను పంపుతారు. -మిగతా3లో



# గృహజ్యోతి కొందరికే!

**తొమ్మిది సర్కిళ్లు...48,03,963 గృహ కనెక్షన్లు**

**200 యూనిట్లలోపు వాడేవారు 30 లక్షలపైనే**

**ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు 19.85 లక్షలు**

**రేషన్‌కార్డు ఉన్నవారు 17.21 లక్షల మంది**

**ఇప్పటి వరకు రేషన్, ఆధార్ లింకై న కనెక్షన్లు 11 లక్షలు**

హైదరాబాద్

గృహజ్యోతి పథకం కిరాయి ఇళ్లలో కొత్త కిరికిరికి కారణమవుతోంది. ఇంటి యజమానికి, అద్దెదారులకు మధ్య వివాదానికి కారణమవుతోంది. అద్దెకు ఉన్నవారు తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్‌ను కరెంట్ కనెక్షన్‌కు అనుసంధానం (మ్యాపింగ్) చేయాల్సిందిగా కోరుతుండగా, ఇందుకు యజమానులు ససేమిరా అంటున్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు వస్తాయనే భావనతో మెజార్టీ ఇళ్ల యజమానులు ఇందుకు అంగీకరించడంలేదు. ఫలితంగా ఆరు గ్యారెంటీల పథకంలో -మిగతా3లో

# 'దేశ భవిష్యత్తుకు శత్రువు

- పేపర్ లీక్‌ల పునరావృతం...
- చరిత్ర క్షమించదన్న రాహుల్
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై నిప్పులు
- ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకుంటున్నారు
- ఒకచోట విద్యార్థులు రిక్రూట్‌మెంట్‌పై ఆతృతతో ఉన్నారు
- మరోచోట పేపర్ లీక్‌లతో నిస్పృహకు గురవుతున్నారు.



# గగన్‌యాన్‌లో వ్యోమగాములు

- 2035 నాటికి భారత్ సొంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది.. ప్రధాని మోదీ ప్రకటన
- అంతరిక్షంలో ఎన్నో అధ్యయనాలు చేసేందుకు సహాయపడుతుంది
- ఈ అమృత్‌కాల్ కాలంలో.. భారతీయ వ్యోమగామి మన సొంత రాకెట్‌లో చంద్రునిపై కాలుమోపుతారు"
- ప్రశాంత్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్, శుభాంశు శుక్లా ఈ మిషన్‌కు ఎంపిక





# మోడీని గెలిపించే బాధ్యత మనదే

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తెలంగాణలో 5 విజయ సంకల్ప యాత్రలు జరుగుతున్నాయి
- 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు జరగనున్నాయి
- మన పిల్లల భవిష్యత్, దేశ భవిష్యత్ కోసం మోడీని మరోసారి గెలిపించుకోవాలని
- దేశ ప్రజలందరి మనసులో మోడీయే రావాలి
- కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల అవీనితి జరిగింది

హైదరాబాద్

గోషామహల్ జుమ్మారత్ బజార్ లో నిర్వహించిన విజయ సంకల్ప యాత్రలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో 5 విజయ సంకల్ప యాత్రలు జరుగుతున్నాయని, కృష్ణా గ్రామం సమీపంలో కృష్ణా నది నుండి, మరోటి వికారాబాద్ జిల్లా తాండూర్ నుండి, 3వది సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో బాసర నుండి, 5 వది భద్రాచలం -మిగతా3లో

# తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం

- కాస్ట్ బెనిఫిట్ చూడడం సరికాదు : కేటీఆర్
- సిరిసిల్లలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి..
- 'సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు రేవంత్‌రెడ్డి.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.
- రూ.93వేలకోట్లు ఖర్చు పెట్టి 90వేల ఎకరాలకు అని మాట్లాడుతున్నరు
- ఎస్సారెస్పీ కట్టిన తర్వాత 11 సంవత్సరాలకు 25వేల ఎకరాలకు నీరిచ్చింది కాంగ్రెస్.
- మాపై కోపంతో రైతుల పొట్ట కొట్టకండి
- ప్రభుత్వానికి కేటీఆర్ విజ్ఞప్తి




హైదరాబాద్

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ 'నిన్న ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే ఆశ్చర్యం అనిపించింది. వర్షాలు బాగాపడ్డాయని ఒకాయన.. బోర్‌వెల్స్ పెరిగాయని ఒకాయన. రైతులు బోర్‌వెల్స్ ఎప్పుడు వేస్తరు? భూగర్భజలాలు పెరిగితేనే కదా? భూగర్భజలాలు పెరుగకపోతే -మిగతా3లో



# ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్

- రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు
- నిబంధనలు రూపొందించాలంటూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖలు
- ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్లు తప్పనిసరి అన్న కేంద్రం
- నూతన విద్యా విధానం ప్రకారం నిర్ణయం తీసుకున్నామన్న కేంద్రం

# దక్షిణాసియాలోనే అతిపెద్ద డిఫెన్స్ కాంప్లెక్స్ ఏర్పాటు

- రక్షణ రంగానికి తోడ్పాటునందించేలా 'అదానీ డిఫెన్స్' మరో ముందడుగు
- పెద్దఎత్తున మందుగుండు సామగ్రి, బుల్లెట్లు, క్షిపణులను తయారు
- 18 నెలల్లోనే కార్యకలాపాలను మొదలుపెట్టడం అనేది ముఖ్యమైన అంశం
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే



# భవిష్యత్తు ఆర్థిక ప్రస్థానం ఎటువైపంటే

భారత ఆర్థిక వ్యవస్థ ముందుకుసాగుతోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, రాజకీయ సవాళ్లను ఎదుర్కొని మెరుగైన శక్తిగా అవతరిస్తుంది. 2030 కల్లా భారత్ ఏడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు ఏడు శాతంగా ఉంటుందని అంచనా. అయితే టెక్నాలజీ పెరుగుతున్నా ఐటీ రంగానికి సవాలు తప్పవనే అభిప్రాయాలు వెలువడతున్నాయి.

**ఐటీ రంగానికి సవాలు**

భారత ఆర్థిక ప్రగతి పురోగతిలోనే ఉన్నా కృత్రిమ మేధ వల్ల భారతీయ ఐటీ సర్వీసుల రంగానికి సవాలు ఎదురవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అవసరమైన నైపుణ్యం కలిగిన సిబ్బందిని తయారు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఏటా చదువు పూర్తి చేసుకుని చాలా మంది విద్యార్థులు ఉద్యోగవేటలో పడుతున్నారు. కానీ ఉద్యోగ అవసరాలకు తగిన నైపుణ్యాలు కరవవడంతో వారికి



కొలువులు రావడం కష్టమవుతోంది.

సేవా రంగంలో ఉపాధి అవకాశాలను కృత్రిమ మేధ దెబ్బతీసే ప్రమాదం అన్ని దేశాలతోపాటు భారత్‌కూ ఎదురుకావచ్చని తెలిపారు. భారత జీడీపీలో 50శాతం వాటా సేవా రంగం నుంచే లభిస్తోంది. భవిష్యత్తులో ఆర్థికంగా రాణించాలంటే మన పరిశ్రమలు, సేవా రంగ సంస్థలకు నిపుణ మానవ వనరులు కీలకమని తెలిపారు. ఈ మేరకు పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాలు కలిగిన సిబ్బందిని తయారు చేసుకోవడానికి కసరత్తు మొదలుపెట్టాలని సూచించారు.

**అంతర్జాతీయ కూటములు..**

స్వదేశీ సమస్యలతోపాటు అంతర్జాతీయ పరిణామాలు సైతం దేశార్థికాన్ని ప్రభావితం చేయనున్నాయి. ప్రపంచీకరణ మందగించడం, ఇతర దేశాలు కూటములుగా విడిపోవడం భారత ఆర్థిక ప్రగతిని ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికా, ఐరోపా దేశాలు చైనా మీద ఆధారపడకుండా మిత్ర దేశాల్లో, స్వదేశంలో వస్తుసేవల ఉత్పత్తిని పెంచుకుంటున్నాయి. దీనివల్ల 2023లో అంతర్జాతీయ వాణిజ్యం మందగించి, ప్రపంచ ఆర్థికంపై ప్రతికూల ప్రభావం పడినట్లు తెలిసింది.

# సీపీఎం లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా శైలజా టీచర్

**తిరువనంతపురం:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వామపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపిక విషయంలో దూసుకుపోతున్నాయి. ఇప్పటికే తమకు పట్టు ఉన్న కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) పార్టీ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచే నలుగురు అభ్యర్థుల పేర్లను సోమవారం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) (సీపీఎం) పార్టీ నేడు (మంగళవారం) 15 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. సీపీఎం పార్టీ రాష్ట్ర సెక్రటరీ ఎంవీ గోవిందన్ లోక్‌సభలో పోటీచేసేవారి జాబితాను విడుదల చేశారు. ఎల్‌డీఎఫ్ మిత్రపక్షమైన సీపీఎం.. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో నాలుగు స్థానాలను ఇప్పటికే సీపీఐకి కేటాయించింది. గతంలో రాష్ట్ర ఆరోగ్య శాఖకు మంత్రిగా సేవలందించిన కేకే శైలజా(శైలజా టీచర్)ను సీపీఎం.. లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దించుతోంది. ఆమెకు వడకర లోక్‌సభ నియోజకవర్గాన్ని? కేటాయించింది. థామస్ ఐజాక్ పతనంతిట్ట సెగ్మెంట్ నుంచి పోటీ చేయనున్నారు. మరో సీటును కేరళలోని కాంగ్రెస్(ఎం)కు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కేరళలో అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షపార్టీ




నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ తిరిగి అధికారాన్ని దక్కించుకున్నప్పటికీ.. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నాయకత్వంలోని కొత్త మంత్రివర్గంలో కేకే శైలజకు మాత్రం చోటు దక్కలేదు. ఆమె రెండోసారి ఆరోగ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ప్రతి ఒక్కరు భావించినప్పటికీ.. పార్టీ ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదు. ఇక.. 2018లో ఆరోగ్య మంత్రిగా చేసిన సమయంలోనూ ప్రాణాంతక నిపా వైరస్‌ను నియంత్రించేందుకు చేపట్టిన చర్యలతో కేకే శైలజా అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే.

**లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎం తరపున పోటీచేసే అభ్యర్థులు వీరే...**

అలప్పుజ – ఏఎం ఆరిఫ్
అలత్తూరు – కె. రాధాకృష్ణన్
అట్టింగల్ – వి. జాయ్
చాలకుడి – ప్రొఫెసర్ సి. రవీంద్రనాథ్
ఎర్నాకులం – కె.జె. షైన్
ఇడుక్కి – జాయిస్ జార్జ్
కన్నూర్ – ఎం.వీ జయరాజన్
కాసరగోడ్ – ఎం.వీ బాలకృష్ణన్
కొల్లాం – ఎం. ముఖేష్
కోజికోడ్ – ఎలమరం కరీం
మలప్పురం – వి. వసీఫ్
పాలక్కాడ్ – ఎ. విజయరాఘవన్
పతనంతిట్ట – థామస్ ఐజాక్
పొన్నాని – కే.ఎస్. హంస
వడకర – కె.కె.శైలజ

# గగన్‌యాన్‌లో వ్యోమగాములు

మన భారతదేశం 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని కలిగి ఉంటుందని, ఇది అంతరిక్షంలో ఎన్నో అధ్యయనాలు చేసేందుకు సహాయపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అలాగే.. భారత వ్యోమగామి మన సొంత రాకెట్‌లోనే చంద్రుని ఉపరితలంపై దిగుతారని నమ్మకం వెలిబుచ్చారు. తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రంలో జరిగిన సభలో మోదీ ప్రసంగిస్తూ.. "2035 నాటికి భారత్ సొంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇది స్పేస్‌లో అధ్యయనాలు చేయడంలో సహాయపడుతుంది. ఈ అమృత్‌కాల్ కాలంలో.. భారతీయ వ్యోమగామి మన సొంత రాకెట్‌లో చంద్రునిపై కాలుమోపుతారు" అని చెప్పారు. 21వ శతాబ్దంలో భారతదేశం డైనమిక్ గ్లోబల్ ప్లేయర్‌గా ఎదుగుతోందని, అన్ని రంగాల్లోనూ గణనీయమైన పురోగతిని ప్రదర్శిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. తన శక్తితో భారత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తోందని, గత పదేళ్లలో సుమారు 400 ఉపగ్రహాలను ప్రయోగించామని అన్నారు. కానీ.. అంతకుముందు పదేళ్ల



కాలంలో కేవలం 33 ఉపగ్రహాలనే ప్రయోగించారని గుర్తు చేశారు. ఇదే సమయంలో.. గగన్‌యాన్ మిషన్‌లో ఉపయోగించే చాలా పరికరాలు భారత్‌లోనే తయారు చేయబడతాయని తెలిసి తాను చాలా సంతోషించానని చెప్పారు. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్న సమయంలోనే గగన్‌యాన్ మిషన్ చోటు చేసుకోవడం గొప్ప యాదృచ్ఛికమని తెలిపారు. ఈ మిషన్ మన అంతరిక్ష రంగాన్ని కొత్త ఎత్తుకు తీసుకెళ్తుందని అభిప్రాయపడ్డారు. 2024-25లో ప్రయోగించనున్న భారతదేశ తొలి మానవ అంతరిక్ష విమాన కార్యక్రమం గగన్‌యాన్‌లో భాగమైన నలుగురు వ్యోమగాముల పేర్లను కూడా ప్రధాని మోదీ ప్రకటించారు. ప్రశాంత్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్, శుభాంశు శుక్లా ఈ మిషన్‌కు ఎంపికయ్యారని.. ఈ నలుగురు వ్యోమగాములు రష్యాలోని యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందారని వెల్లడించారు. ఈ నలుగురు వ్యోమగాముల్ని కలిసి, వారిని దేశానికి ప్రెజెంట్ చేసే భాగ్యం కలిగినందుకు తాను సంతోషంగా ఉన్నానన్నారు. వీళ్లు 140 కోట్ల ప్రజల ఆకాంక్షల్ని తీసుకొని అంతరిక్షంలోకి వెళ్లనున్నారన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయం.. దేశంలోని యువ తరంలో శాస్త్రీయ దృక్పథ బీజాల్ని నాటుతోందని మోదీ చెప్పుకొచ్చారు.

## పతంజలి తప్పుడు ప్రకటనల కేసు


# కేంద్రం కళ్లు మూసుకుపోయాయంటూ సుప్రీం ఆగ్రహం

**ఢిల్లీ :** ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి ప్రకటనలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. అయితే.. తప్పుదోవ పట్టిస్తున్న పతంజలి ప్రకటనల విషయంలో ప్రభుత్వం ఇంతకాలం కళ్లు మూసుకుని కూర్చుందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మండిపడింది. అంతేకాదు ఇలాంటి ప్రకటనల విషయంలో ఇంకా జాప్యం వద్దని.. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పతంజలి తప్పుడు ప్రకటనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ క్రమంలో తప్పుదోవ పట్టించే వైద్య ప్రకటనల సమస్యకు పరిష్కారం కనుగొనాలంటూ కేంద్రం తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కోరింది. ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు గతంలోనే సుప్రీంకోర్టు వార్నింగ్ ఇచ్చింది. హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని తెలిపింది. కంపెనీ చేస్తున్న నిరాధారమైన, మోసపూరితమైన ప్రకటనలను ఆపివేయాలని, లేకపోతే ఆ సంస్థ తయారు చేసే ఒక్కో ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని తీవ్రంగా హెచ్చరించింది. అంతేకాదు..ఆ యాడ్స్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది కూడా.

**మెడికల్ అసోషియేషన్ పిటిషన్..**

తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కిందటి ఏడాది






ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోర్టులో కేసు వేసింది. ఆ ప్రకటనలు డాక్టర్లను కించపరిచేలా ఉన్నాయంటూ పేర్కొంది. ఈ పిటీషన్ పైనే ధర్మాసనం విచారణ జరిపింది.

**గత విచారణలో..**

ఆధునిక అలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా..నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పతంజలి సంస్థ డాక్టర్లపై కించపరిచేలా వ్యవహరించటం సరికాదని ఈ సందర్భంగా ధర్మాసనం సూచించింది. ప్రజలను తప్పుదారి పట్టించేలా ఇలాంటి ప్రకటనలు చేయవద్దని పతంజలి సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాదు.. ఆ ఆయుర్వేద సంస్థ చేస్తున్న అసత్య ప్రచారాన్ని అడ్డుకునే మార్గాన్ని కనిపెట్టాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

## "దేశ భవిష్యత్తుకు శత్రువు

**న్యూఢిల్లీ:** పేపర్ లీక్‌లు పునరావృతం అవుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై మంగళవారంనాడు నిప్పులు చెరిగారు. దేశ భవిష్యత్తుకు శత్రువుగా మారుతోందంటూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకుంటున్నారని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్'లో ఆరోపించారు. "దేశ భవిష్యత్తుకు మోదీ ప్రభుత్వం శత్రువుగా మారుతోంది. ఒకచోట విద్యార్థులు రిక్రూట్‌మెంట్‌పై ఆతృతతో ఉన్నారు. మరోచోట పేపర్ లీక్‌లతో నిస్పృహకు గురవుతున్నారు. ఇంకోచోట విద్యార్థులు అపాయింట్‌మెట్ల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. మరో చోట గొంతెత్తినందుకు లాఠీ దెబ్బలు చవిచూస్తున్నారు" అని రాహుల్ ట్వీట్ చేశారు. బీజేపీ ప్రభుత్వం కనీసం ఒక్క పరీక్ష కూడా సజావుగా నిర్వహించడంలో విఫలమైందని, ఆర్ఓ-ఏఆర్ఓ నుంచి పోలీస్ రిక్రూట్ మెంట్ వరకూ, రైల్వేల నుంచి ఆర్మీ వరకూ యువతపై ఆగ్రహం వెళ్లగక్కుతోందన్నారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్మకోవడం, యువకులను కాంట్రాక్టు కార్మికులు మార్చడం మోదీ విధానంగా మారిందని, వంచనకు పాల్పడటమే మోదీ విధానమని రాహుల్ తప్పుపట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కలలకు మోదీ ప్రభుత్వం ఒక గ్రహణంలా మారిందని, ఈ నేరానికి చరిత్ర ఎప్పటికీ మోదీని క్షమించదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేపర్ లీక్‌తో యూపీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష రద్దు**

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 17, 18 తేదీల్లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్‌ను 24వ తేదీన రద్దు చేసింది. పేపర్ లీక్ కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్తరప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ అండ్ ప్రమోషన్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహించింది. దీనికి ముందు కూడా రాజస్థాన్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, హర్యానాలో గ్రూప్-డి పోస్టులకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ), గుజరాత్‌లో జూనియర్ క్లర్క్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, బీహార్‌లో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్‌లు పేపర్ లీక్‌ల కారణంగా రద్దయ్యారు.

## ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్:



**న్యూఢిల్లీ :** చిన్నారులకు ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్లు వచ్చేలా కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిబంధనలు రూపొందించాలంటూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలను జారీ చేస్తూ లేఖలు రాసింది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కింద ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్ల వయసు తప్పనిసరి అని పేర్కొంది. నూతన విద్యా విధానం, విద్యా హక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. పిల్లలకు ఆరేళ్లు నిండితేనే ఒకటవ తరగతిలో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు ఇటీవల రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం లేఖలు రాసినట్లు తెలుస్తోంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ) 2020, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 కింద ఒకటవ తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్ల వయసు తప్పనిసరని లేఖలో తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఇది అమలు చేయాలని కోరింది. 3 నుంచి 8వ సంవత్సరాల వయసు మధ్యలో పిల్లలకు 3 ఏళ్ల ప్రి స్కూల్, 1,2వ తరగతులు పూర్తయితే పిల్లలకు నేర్చుకునేందుకు మంచి అవకాశాలుంటాయని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో పేర్కొన్న విషయాన్ని కేంద్రం గుర్తు చేసింది. పిల్లలను ఒకటవ తరగతిలో చేర్పించే వయసు పలు రాష్ట్రాల్లో పలు రకాలుగా ఉందని గతంలో లోక్‌సభకు ఇచ్చిన సమాధానంలో కేంద్రం తెలిపింది.

## దక్షిణాసియాలోనే అతిపెద్ద డిఫెన్స్ కాంప్లెక్స్ ఏర్పాటు..



భారత రక్షణ రంగానికి తోడ్పాటునందించేలా 'అదానీ డిఫెన్స్' మరో ముందడుగు వేసింది. అదానీ డిఫెన్స్‌కు చెందిన దక్షిణాసియాలోనే అతిపెద్దదైన మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ రాజా సుబ్రమణి పాల్గొన్నారు. రక్షణ శాఖ, యూపీ ప్రభుత్వ సీనియర్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం ఇటీవల నిర్వహించారు. భారత ఆర్మీ 2019 ఫిబ్రవరి 26న 'ఆపరేషన్ బందర్' పేరుతో పాకిస్తాన్‌లోని బాలాకోట్ ప్రాంతంపై వైమానిక దాడిని నిర్వహించింది. ఈ ఆపరేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సును అధికారికంగా ప్రారంభించారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ సదుపాయంలో పెద్దఎత్తున మందుగుండు సామగ్రి, బుల్లెట్లు, క్షిపణులను తయారు చేయనున్నారు. కాన్పూర్‌లో ఈ క్యాంపస్ ఏర్పాటు కోసం అదానీ గ్రూప్‌కు భూమిని కేటాయించిన 18 నెలల్లోనే కార్యకలాపాలను మొదలుపెట్టడం అనేది ముఖ్యమైన అంశమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. 'రూ.3,000 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సు ప్రాజెక్టును చేపట్టాం. దీనివల్ల 4,000 ఉద్యోగాలు ఏర్పడతాయి' అని అదానీ డిఫెన్స్ సీఈవో ఆశిష్ రాజ్‌వంశీ వెల్లడించారు.

## రైలు ప్రయాణికులకు శుభవార్త!
## మళ్లీ ప్యాసింజర్ రైళ్లు..


సామాన్య రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త చెప్పింది. 'ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్' లేదా 'మెము/డెము ఎక్స్‌ప్రెస్' రైళ్లుగా పేరు మార్చిన 'ప్యాసింజర్ రైళ్ల'కి సెకండ్ క్లాస్ ఆర్డినరీ ఛార్జీలను పునరుద్ధరించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. కోవిడ్ మహమ్మారి లాక్‌డౌన్ తర్వాత రైల్వేలు వాటి పేర్లను మార్చడం ద్వారా 'ప్యాసింజర్ రైళ్ల'ను క్రమంగా నిలిపివేసింది. 'ఆర్డినరీ క్లాస్' ఛార్జీలను తీసేసి ఎక్స్‌ప్రెస్ రైలు ఛార్జీలతో సమానంగా కనీస టిక్కెట్ ధరను రూ.10 నుంచి రూ.30కి పెంచిన విషయం తెలిసిందే. ది హిందూ కథనం ప్రకారం.. సెకండ్ క్లాస్ ఆర్డినరీ రైళ్లలో కనీస ఛార్జీల పునరుద్ధరణ మంగళవారం (ఫిబ్రవరి 27) తెల్లవారుజాము నుంచే అమల్లోకి వచ్చింది.

# చూసుకుందాం..రండి!

-మొదటి పేజీ తరువాయి

బీజేపీ వాళ్లకు ఓటు వేయడం దండగ. కార్యకర్తలు గెలిచినప్పుడే కాంగ్రెస్‌ది నిజమైన గెలుపు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

'రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచి చూపించు బిడ్డా... నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా? చూసుకుంటాం బిడ్డా' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిడ్డా, సన్నాసి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చేవెళ్లలో జన జాతర పేరుతో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై ఘాటైన విమర్శలు చేశారు. నేను ఆ సన్నాసులకు ఓ విషయం చెప్పదలుచుకున్నాను.... మూడు నెలల తర్వాత లేదా ఆరు నెలల తర్వాత ఈ ప్రభుత్వం ఉండదని గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా చెబితే మా కార్యకర్తలు వారిని పట్టుకొని వేపచెట్టుకు కట్టేసి లాగుల్లో తొండలు విడిచి కొడతారని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి పేరు చెబితే మూడు సీట్లు కూడా రాకపోతుండెనని కేటీఆర్ సొల్లు వాగుడు వాగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఆయనకు ఓ సవాల్ విసురుతున్నానని... ఇప్పుడు నేనే సీఎంను, నేనే పీసీసీ చీఫ్‌ను... రానున్న లోక్ సభ ఎన్నికల్లో మీకు చేతనైతే... మీకు దమ్ముంటే... నువ్వు మొగోడివైతే... తెలంగాణలో... బిడ్డా ఒక్క సీటు గెలిచి చూపించు అని సవాల్ చేశారు.



నువ్వు వస్తావా... నీ అయ్య వస్తాడా... మా కార్యకర్తలు చూసుకుంటారు బిడ్డా అని హెచ్చరించారు. "అల్లాటప్పాగాడు అని నువ్వు అనుకుంటున్నావేమో... మేం అయ్య పేరు చెప్పుకోలేదు... కిందిస్థాయి నుంచి... కార్యకర్తగా కష్టపడి... లాఠీదెబ్బలు తిని... నీ అక్రమ కేసులు ఎదుర్కొని... చర్లపల్లి, చంచల్‌గూడ జైల్లో మగ్గినప్పటికీ... భయపడకుండా, లొంగిపోకుండా నిటారుగా నిలబడి నిన్ను... నీ అయ్యను... నీ బావను... బొందపెట్టి ఈరోజు ఆ కుర్చీలో కూర్చున్నా" అన్నారు. ఈ కుర్చీ తనకు ఇనామ్ కింద వచ్చింది కాదని... అయ్య పేరు చెబితే వచ్చింది కాదన్నారు. నల్లమల అడవి నుంచి తొక్కుకుంటూ వచ్చి... నీలాంటి వాడి నెత్తిమీద కాలుపెట్టి తొక్కి... మా కార్యకర్తలు తనను ఆ కుర్చీ మీద కూర్చోబెట్టారన్నారు.

ఈ రోజు ఆ కుర్చీ తనకు ఉందంటే అది కార్యకర్తల త్యాగం... పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యకర్తలు తనను భుజాల మీద మోసినంత కాలం నువ్వు కాదు... నువ్వు పుట్టించిన నీ అయ్య కూడా కాదు... వాళ్ల దేవుడు వచ్చినా ఆ కుర్చీని మీరు తాకలేరని వ్యాఖ్యానించారు.

సోషల్ మీడియా ఉంటే మేం గెలిచేవాళ్లమని కేటీఆర్ అంటున్నారని... కానీ ఉన్న టీవీలు అన్నీ ఆ సన్నాసి సుట్టపోల్లవే అని ఘాటుగా విమర్శించారు. మాకు ఏమైనా టీవీ ఉందా? పేపర్ ఉందా? సాయంత్రం సేద తీరేందుకు జుబ్లీహిల్స్‌లో సినిమా వాళ్ల గెస్ట్ హౌస్ ఉందా? అని కేటీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. మా కార్యకర్తల కష్టఫలంతో... వారు నిలబడి కొట్లాడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను తమ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారని వెల్లడించారు. మాకు ఆ ట్యూబ్ అక్కరలేదు... ఈ ట్యూబ్ అక్కరలేదు... ఏ ట్యూబ్ అక్కరలేదు... బిడ్డా నీ ట్యూబ్ లైట్ పగులగొట్టే బాధ్యతను మేం తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన ఏదో యూట్యూబ్ ఛానల్ పెట్టుకుంటామని చెబుతున్నాడని... అలాగే కృష్ణా నగర్‌లో ఏదైనా బ్రోకర్ దందా పెట్టుకుంటే నీ వ్యాపారం బాగానే నడుస్తుందని చురక అంటించారు. ఇప్పటికీ వారికి సిగ్గురాలేదని... ఆ కుటుంబం దోచుకుంటేనే తెలంగాణ ప్రజలు చెప్పు తీసుకొని కొట్టారనే విషయం ఆయనకు అర్థం కాలేదన్నారు. అడవి పందులు చెరుకు తోట మీద పడినట్లుగా పదేళ్లు తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. అందుకే అడవి పందులకు కరెంట్ తీగలు పెట్టి పంటను కాపాడుకున్నట్లు తెలంగాణ ప్రజలు కరెంట్ వైర్లు పెట్టి బీఆర్ఎస్‌ను బలిచ్చి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చుకున్నారన్నారు.

# తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం..

-మొదటి పేజీ తరువాయి

కొత్త బోర్లు వేస్తరా? భూగర్భ జలాలు పెరిగినయ్.. చెరువులు నిండినయ్. వాగులు నిండినయ్ కాబట్టే ఇవాళ ఈ జలవిజయాలు కాళేశ్వరం పుణ్యం అనే మాట నేను రైతులకు చెబుతున్నా. కాళేశ్వరం కింద ఉండే బరాజ్‌లు, రిజర్వాయర్లు నిండిన ఫలితం.. భూగర్భ జలాలు పుష్కలంగా పెరిగిన ఫలితం' అని తెలిపారు.

### సిరిసిల్లలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి..

'కాళేశ్వరంలో భాగంగా మిడ్ మానేరు జంక్షన్‌గా మారిన మా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి. ఈ విషయాన్ని లాల్ బహదూర్‌శాస్త్రి నేషనల్ అకాడమీ తెలిపింది. యువ ఐఏఎస్‌లకు పాఠాలు చెబుతారో.. వాటర్ కాన్జర్వేషన్ మీద కాళేశ్వరం ప్రాజెక్టు క్లాసిక్ ఎగ్జాంపుల్ అని పాఠాలుచెప్పే స్థాయికి కాళేశ్వరం ద్వారా సాధించిన విజయం, రిజిస్టర్ అయిన విషయాన్ని గుర్తు చేస్తున్నాం. కాళేశ్వరంతో పాతాళగంగ పైకి వచ్చింది. హైదరాబాద్‌కు మంచినీళ్ల కరువు అనే లేకుండా భరోసా ఇచ్చిన అమృత వాహిని కాళేశ్వరం. దీనిపై ఇవాళ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నరు. అసెంబ్లీలో రిపోర్టు పెట్టారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేదు. కాస్ట్ బెనిఫిట్.. బెనిఫిట్ టూ కాస్ట్, వయోబులిటి అని మాట్లాడితే అర్థం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేదు. నీళ్లు కావాలంటే ఎత్తిపోయాల్సిందే తప్ప వేరే మార్గం లేదు. పబ్లిక్ యుటిలిటీ.. లక్షల, కోట్ల మంది ప్రజలకు సంబంధించిన జీవితాలతో ముడిపడి ఉన్న ప్రాజెక్టులకు.. ఇవాళ కొందరు మాట్లాడే మాటలు.. వయోబులిటి ఉందా? లేదా? పాయింట్ ఏంటంటే.. కాళ్లు అడ్డం పెడితే నీళ్లు వచ్చే పరిస్థితి తెలంగాణలో లేదు' అన్నారు.

తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం..

'ప్రాజెక్టులు కట్టి ఎత్తిపోసుకుంటే మన బీళ్లకు నీళ్లు రావు.. ఇది వాస్తవం. మన భౌగోళిక పరిస్థితి అలా ఉంది. అందుకే ఎంత ఖర్చయినా సరే.. ఎత్తిపోతలే శరణ్యం తప్ప.. తెలంగాణకు వేరే మార్గం లేదు. ఉదాహరణకు గల్ఫ్ దేశాలను తీసుకుంటే.. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈలో తాగునీరు లేదు. తాగునీరు లేదని ఊరుకోం కదా? సముద్రం నీళ్లు ఉన్నయ్. వాటిలో ఉప్పును డిసాలినేషన్ చేసి.. ఎంత ఖర్చయినా మంచినీళ్లు తాగాల్సిందే తప్పా.. వేరే మార్గం లేదు కదా? వయోబులిటీ లేదు.. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూస్తే డిసాలినేషన్ ప్లాంట్ పనికిరాదు అంటే నీళ్లు లేక సచ్చిపోతరు. తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి. బీళ్లుగా మారిన తెలంగాణ పొలాలు.. దశాబ్దాల పాటు జరిగిన ఉద్యమాలు.. తెలంగాణలో రైతులకు జరిగిన అన్యాయం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని.. ఎంత ఖర్చయినా సరే ఎత్తిపోతలే శరణ్యమని ఒక కామన్ సెన్స్ ఉండెకాబట్టే.. ఇంజినీర్లు చెప్పారు కాబట్టే మనం ఎత్తిపోతల పథకాలు చేసుకున్నాం. దశాబ్దాల పాటు కరువు కోరల్లో చిక్కుకున్న తెలంగాణకు ఉపశమనం లభిస్తే దాన్ని దేనితో విలువ కడుతరు? ఏ రకంగా లాభంపై అధ్యయనం చేస్తరు? కాకి లెక్కలు వేసి మాట్లాడితే సరిపోదు కదా? దశాబ్దాల పాటు తెలంగాణ జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీచేయాలి? ఒక మూషంపల్లిలో బోర్ల రాంరెడ్డి 54 బోర్లకు పెట్టిన ఖర్చు ఎవరి ఖాతాలో వస్తారు ? దాని వయోబిలిటీ ఏంది? కాస్ట్ బెనిఫిట్ మాటకే వస్తే దేశంలో ప్రభుత్వ హాస్పిటల్స్ కట్టకూడదు. అందులో



వయోబులిటీ కనపడదు. ఐఐటీలు కట్టకూడదు. ఐఐఎంలు పెట్టకూడదు. వయోబులిటీ రాదు. ప్రైవేటు కాలేజీలతో ఫర్ ప్రాఫిట్. ప్రభుత్వం ప్రాఫిట్ ఫర్ ఇన్‌స్టిట్యూషన్' అన్నారు.

కాస్ట్ బెనిఫిట్ కొలమానం సరికాదు..

'అత్యంత పేదరికంలో ఉన్న రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్టులను ఇవాళ కాస్ట్ బెనిఫిట్ అనే కొలమానంతో చూడడం సరికాదు. ఇవాళ ఎవరైతే కాళేశ్వరాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నరో.. కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ అని.. వారందరికీ చేసే విజ్ఞప్తి.. ఆకలికేకల తెలంగాణ ఇవాళ అన్నంగిన్నెగా మారిన మాట వాస్తవం కాదా? దేశానికి అన్నపూర్ణగా మారిన మాట వాస్తవం కాదా? 24లక్షల టన్నుల ధాన్యం సేకరించే తెలంగాణలో ఇవాళ 3.50కోట్ల టన్నుల ధాన్యం పండుతున్న మాట వాస్తవం కాదా? తెలంగాణ భారతదేశానికే ధాన్య భాండాగారంగా మారిన మాట వాస్తవం కాదా? ఎఫ్‌సీఐ ప్రొక్యూర్‌మెంట్ లెక్కుల కాళేశ్వరం సాధించిన విజయానికి. ఆనాడు ఎకరం రూ.3లక్షల పలుకని భూముల ధర.. నేడు రూ.30లక్షలు అయ్యింది వాస్తవం కాదా? ఇది మ్యాజిక్‌తో అయ్యిందా? నీళు రాకుండానే.. పంటలు పండకుండానే భూముల ధరలు పెరిగాయా ?' అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలనపై ధ్వజం..

'సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు రేవంత్‌రెడ్డి.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. రూ.93వేలకోట్లు ఖర్చు పెట్టి 90వేల ఎకరాలకు అని మాట్లాడుతున్నరు. ఎస్సారెస్పీ కట్టిన తర్వాత 11 సంవత్సరాలకు 25వేల ఎకరాలకు నీరిచ్చింది కాంగ్రెస్. నాగార్జున సాగర్ కట్టిన 12 సంవత్సరాల తర్వాత 98వేల ఎకరాలకు నీరు వచ్చింది. కల్వకుర్తి ప్రాజెక్టులో 30 సంవత్సరాల తర్వాత 13వేల ఎకరాలకు నీరు వచ్చాయి. ఇవాళ కాళేశ్వరంలో మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలు. కొండపోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీలు. ఈ రెండింటితోనే రెండు పంటలు పంటలు కలుపుకుంటే.. 13లక్షల ఎకరాలకు నీరిచ్చే పరిస్థితి ఉంది. మేం రిజర్వాయర్‌లు కట్టాం.. మీరు ప్రవాహ కాలువ, డిస్ట్రిబ్యూషన్ కాలువలు కడితే బ్రహ్మాండంగా నీళ్లు ఇవ్వొచ్చు' అన్నారు.

### కొసరు పని చేయండి..

'ఏనుగెల్లింది.. తోక చిక్కింది అన్నటు.. అసలు మేం చేశాం.. మీరు చేయాల్సింది కొసరు పని. దాన్ని చేయకుండా బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారో.. వారిని ఆలోచించమని కోరుతున్నా. ఇన్ని తప్పుడు లెక్కలు చెప్పినా.. మొన్న రాష్ట్ర ప్రభుత్వమే శాసనసభలో ఇచ్చిన నివేదిక చూస్తే 20లక్షల ఎకరాలకు నీరు వచ్చాయని చెప్పారు. స్థిరీకరణ, కొత్త ఆయకట్టు చూస్తే 20లక్షల ఎకరాలకు నీరిచ్చామని ఒప్పుకున్న పరిస్థితి. ఛలో మేడిగడ్డ కార్యక్రమం తీసుకున్నాం. మార్చి 1న ఉదయం 8.30గంటలకు పార్టీ శాసనసభ్యులు, మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలం తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తాం. మొదటి రోజు మేడిగడ్డ వెళ్తాం. ఆ తర్వాత తెలంగాణ కామధేనువుగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టును దశల వారీగా తెలంగాణ ప్రజలకు మరోసారి ఆవిష్కృతం చేస్తూ.. వాళ్ల మనసులో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ.. కాళేశ్వరం అంటే ఒక బరాజ్ కాదు.. ఎంత సమగ్రమైన ప్రాజెక్టో వారికి వివరించి ముందుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

మాపై కోపంతో రైతుల పొట్ట కొట్టకండి

తెలంగాణ భవన్‌లో ఆయన మీడియతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దురదృష్టవశాత్తు మేడిగడ్డ పియర్లకు నవంబర్ మాసంలో పగుళ్లు వచ్చాయి. ఇదేం మొదటిసారి కాదు. చరిత్రలో ఎన్నడూ జరగంది.. మొదటిసారి జరిగింది కాదు. పశ్చిమ బెంగాల్‌లో ఫరక్క బారేజీ నిర్మాణం ఉండగానే కూలిపోయింది. తర్వాత పునర్నిర్మాణం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కడెం ప్రాజెక్టు కట్టినప్పుడు ఆ నాడు కొట్టుకుపోయింది. ములుగు జిల్లా గుండ్లవాగు ప్రాజెక్టు కట్టారు. 2006-2007 రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పునాది రాయి వేస్తే.. ఆ రోజు సంవత్సరంలోనే రెండుసార్లు కొట్టుకుపోయింది' అని గుర్తు చేశారు.

సీతక్క ఆ నాడు రాద్ధాంతం చేసింది వాస్తవం కాదా?

'ఈ రోజు మంత్రిగా ఉన్న సీతక్క.. ఆ రోజు వరంగల్ నుంచి గుండ్లవాగు ప్రాజెక్టు దాకా పాదయాత్రలు చేసి నానా రాద్ధాంతం చేసిన మాట వాస్తవం కాదా? మూసీ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోలేదా? పులిచింతలలో సమస్యలు రాలేదా? ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరంలో సమస్యలు రాలేదా? దేశంలో సాగునీటి ప్రాజెక్టులు కట్టినప్పుడు సమస్యలు వస్తే.. ఎట్లా పరిష్కరించలనే ఓర్పు నేర్పుండాలి. 1950 దశంలో కడెం ప్రాజెక్టు మొదటి వరదకే కొట్టుకుపోయింది. గతేడాది వరదతో కొట్టుకుపోయినంత పనైంది. కాని మేం ఎవరినీ నిందించలేదు. ప్రాజెక్టు కట్టిన వాళ్లదేనని. దేవాదుల పైపులైన్లు గూడెం లిఫ్ట్ మోటార్ల ఆన్ చేస్తే పటాక్కులా పేలిపోయాయి. ఒక్కసారి కాదు.. నాలుగైదుసార్లు జరిగింది. కానీ, అప్పటి ప్రభుత్వం పునరుద్ధరించింది. దేవాదుల టన్నెల్ కూలిపోయింది. మా ప్రభుత్వం వచ్చాక టన్నెల్ వచ్చాక పునరుద్ధరించేందుకు ప్రయత్నంచేశాం. సాధ్యం కాదు.. రామప్పకు ముప్పు వస్తుందంటే ప్రత్యామ్నాయంగా టన్నెల్‌ను వదిలేసి.. పైప్‌లైన్ నిర్మాణం చేశాం. మూసీ గేట్లు కొట్టుకుపోయినయ్. దామోదర రాజనరసింహ జిల్లాలోని సింగూరు డ్యామ్ కొట్టుకుపోయింది' అని గుర్తు చేశారు.

మచ్చు డ్యామ్ కూలిపోతే 2వేల మంది చనిపోయారు..

'నిజామాబాద్ జిల్లా కౌలాస్ నలా మట్టికట్ట కొట్టుకుపోయింది. వరంగల్ జిల్లాలో పాలెంవాగు కడితే రెండుసార్లు మట్టి కట్ట కొట్టుకుపోలేదా? గుజరాత్‌లో మచ్చు డ్యామ్ కూలిపోతే 2వేల మంది చనిపోయారు. కడప జిల్లాలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి డ్యామ్‌ను 2005-06లో తొలిసారిగా నింపారు. 2022లో లీకేజీ వచ్చింది. దాన్ని రిపేర్ చేసి నడుపుతున్నరు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతింటే రిపేర్ చేస్తున్నరు. ఇలా ఎన్నో ఉన్నయ్. మేడిగడ్డలో చిన్న ప్రమాదం జరిగింది. కాఫర్ డ్యామ్ కట్టి రిపేర్ చేయొచ్చు.

## మోడీని గెలిపించే బాధ్యత మనదే



-మొదటి పేజీ తరువాయి

రాముల వారి చెంత నుండి యాత్రలు ప్రారంభమైందన్నారు. మార్చి 2 యాత్రలు ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు జరగనున్నాయన్నారు. మోడీ సర్కార్ 3వ సారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ఈ యాత్రలు ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మన పిల్లల భవిష్యత్, దేశ భవిష్యత్ కోసం మోడీని మరోసారి గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. 2014లో 278 సీట్లు వస్తే, 2019లో బీజేపీకి 302 సీట్లు వచ్చాయని, బీజేపీకి 375 సీట్లు రావాలనే సంకల్పంతో ప్రజల వద్దకు వెళ్ళాలని ఈ యాత్రలు ప్రారంభించడం జరిగిందన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలందరి మనసులో మోడీయే రావాలని ఉందని, కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల అవీనితి జరిగిందన్నారు. అనాడు సోనియా రిమోట్ కంట్రోల్‌లో మన్మోహన్ సింగ్ పనిచేశారని, ఒక్క రూపాయి అవీనితి లేకుండా మోడీ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. మోడీ సమర్థవంతమైన నాయకుడని, 500 ఏళ్ల కల అయినా అయోధ్య రామాలయాన్ని మోడీ నిర్మించారన్నారు. అధికారంలోకి వస్తే రామమందిరం నిర్మిస్తామని చెప్పామని, నిర్మించామన్నారు. ఇది మోడీ వల్ల సకారమైందన్నారు. ప్రపంచంలో మన దేశ ప్రతిష్టను పెంచారు మోడీ అని, అలాంటి నాయకుడు మళ్లీ ప్రధాని కావాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలో 17కు 17 బీజేపీ గెలవాలని, మజ్లీస్ సీటు కూడా బీజేపీ గెలవాలని ఆయన పిలుపునిచ్చారు. అసదుద్దీన్ పార్లమెంట్‌కు వెళ్ళకుండా అడ్డుకోవాలని, మజ్లీస్ పార్టీ ప్రజా సామ్యానికి, అభివృద్ధి?కి వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు కిషన్ రెడ్డి. మెట్రో రైల్‌ను అడ్డుకుంది.. మజ్లీస్ అని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచనా మజ్లీస్ చేరి, పోలీసు వ్యవస్థను తన అధీనంలో పెట్టుకుంటుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. అందుకే నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీని గెలిపించాలని ప్రజలను కొరుతున్నానని, ముఖ్యంగా బీజేపీకి హైదరాబాద్ నుండి ఓ ఎంపీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

## గృహజ్యోతి వెలుగులు కొందరికే!

-మొదటి పేజీ తరువాయి

భాగంగా త్వరలో అమలు చేయబోతున్న గృహజ్యోతి పథకానికి వీరందరికీ అర్హత ఉన్నా..లబ్ధి పొందే అవకాశం లేకుండా పోతోంది. గ్రేటర్ జిల్లాల పరిధిలోని తొమ్మిది సర్కిళ్లు ఉండగా, వీటిలో 48,03,963 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులు 30 లక్షల మందికిపైగా ఉన్నట్లు అంచనా. అంతేకాదు కొన్ని ఇళ్లలో ఒకే మీటర్ ఉండటం, రెండు, మూడు కుటుంబాలు అద్దెకు ఉండటం కూడా ఇబ్బందిగా మారింది. ఈ అంశంపై ఇటు డిస్కం అధికారులు కానీ, అటు ప్రభుత్వం కానీ స్పష్టత ఇవ్వకపోవడం లబ్ధిదారుల్లో ఆందోళనకు కారణమవుతోంది.

### 11 లక్షలకు మించలే..

ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ప్రభుత్వం మంగళవారం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించబో తోంది. ఇకపై నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి ఉచిత విద్యుత్ సహా రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేయబోతోంది. ఆయా పథకాలకు రేషన్‌కార్డు/ఆధార్‌కార్డు/ఫోన్ నంబర్లను తప్పనిసరి చేసింది. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మూడు జిల్లాల నుంచి 19.85 లక్షల దరఖాస్తులు గృహజ్యోతి పథకం కింద అందాయి. అయితే వీరిలో 17.21 లక్షల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఉన్నాయి. చాలా మందికి రేషన్ కార్డులు లేక పోవడంతో వారంతా తమ కనెక్షన్లను ఈ ఉచిత పథకానికి అనుసంధానం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. అంతేకాదు రేషన్‌కార్డు ఉన్నవాళ్లు కిరాయి ఇళ్లలో ఉంటుండటం, ఇంటి యజమానులు వారి వివరాలను డిస్కంకు ఇచ్చేందుకు నిరాకరిస్తుండటంతో వారంతా ఈ పథకానికి నోచుకోలేక పోతున్నారు. ఇదిలా ఉంటే విద్యుత్ కనెక్షన్లకు ఆధార్/రేషన్‌కార్డుల అనుసంధానం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని డిస్కం ప్రకటించింది. సమీపంలోని ఈఆర్ఓ కేంద్రాల్లో కానీ, సెక్షన్ ఆఫీసుల్లో కానీ వీటిని నమోదు చేయించుకోవాలని సూచిస్తుంది.

## హైదరాబాద్ ఇక లైఫ్ సైన్సెస్‌కు కేరాఫ్ అడ్రస్

**హైదరాబాద్ :** భాగ్యనగరం ఐటీ, సాఫ్ట్ వేర్ రంగాలతో పాటు లైఫ్ సైన్సెస్ కు రాజధాని అనడంలో ఎలాంటి సందేహం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీ వేదికగా జరుగుతున్న 21వ బయో ఆసియా - 2024 సదస్సులో సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జీవ వైవిధ్యం, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులపై చర్చించారు. అలాగే, ఔషధ రంగంలో ఆవిష్కరణలు, ఔషధ పరికరాల ప్రోత్సాహకాలపైనా చర్చలు జరిపారు. 'కొవిడ్ అనంతరం ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించారు. ప్రపంచంలో కొవిడ్ కు 3 వ్యాక్సిన్లు వచ్చాయి. వాటిలో ఒక వ్యాక్సిన్ అందించిన ఘనత మన హైదరాబాద్ కు దక్కింది. భాగ్యనగరం ఎన్నో పరిశోధనలకు నిలయంగా ఉంది. 20 ఏళ్లుగా బయో ఆసియా సదస్సులు హైదరాబాద్ ను ఉన్నత స్థానంలో నిలిపాయి. జాతీయ, అంతర్జాతీయ స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఎంఎస్ఎంఈలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది.' అని పేర్కొన్నారు.ఫార్మా రంగంలో సవాళ్లను తాను అర్థం చేసుకోగలనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల కొందరు ఫార్మా రంగ ప్రతినిధులతో సమావేశమయ్యానని.. వారి సమస్యలు వివరించారని చెప్పారు. ఫార్మా రంగానికి ప్రభుత్వం తరఫున పూర్తి బాసటగా నిలుస్తామని.. 'ఆకాశమే మీ లక్ష్యమైతే మేం రాకెట్ తో సిద్ధం' అని ఫార్మా కంపెనీలకు సీఎం పిలుపునిచ్చారు. 21 ఏళ్ల క్రితం బయో ఆసియా సదస్సు ప్రయాణం మొదలైందని, జీవ వైద్య రంగంలో అద్భుత ఆవిష్కరణలకు ఇది మంచి వేదకని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తాం. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చే విధానం తీసుకొస్తాం. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సదస్సులో ఓ విదేశీ కంపెనీ, బయోలాజికల్ ఈ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. 50 మిలియన్ డోసుల డెంగ్యూ వ్యాక్సిన్ కోసం ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐటీ రంగ అభివృద్ధికి తోడ్పడుతున్నట్లుగానే ఫార్మా, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కృషి చేస్తాం. ఐటీలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా లైఫ్ సైన్సెస్ పాలసీ తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో తెలంగాణ హ్యూమన్ రిసోర్స్ సెంటర్ గా మారనుంది.' అని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని.. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని మంత్రి తెలిపారు. మూడు వందల ఎకరాల్లో రూ.2000 కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. లక్ష కోట్ల పెట్టుబడులతో పది ఫార్మా విలేజీలను ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. దీంతో మౌలిక సదుపాయాలతో పాటు ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో ఈ ఫార్మా విలేజ్ లను ఏర్పాటు చేస్తాం.

వాస్తవ నేస్తం
STATE NEWS
బుధవారం 28 ఫిబ్రవరి 2024


## సంపాదకీయం

# నేటి సమాజ స్ఫూర్తి ప్రదాత

నేడు సమాజంలో సామాజిక స్పృహ కొరవడుతోంది. చదువు, ఉద్యోగం, కుటుంబం తప్ప సమాజం, దేశం కోసం పని చేయాలనే తపన తగ్గిపోతోంది. నాకేంటి? అనే స్వార్థం ఆవరిస్తోంది. చుట్టూ అన్యాయం జరుగుతున్నా, నిర్బంధం కొనసాగుతున్నా స్పందించలేకపోతున్నాం. నిర్బంధాన్ని, అణచివేతను తన జీవితంలో ఏ కోశానా ఒప్పుకోని అమరవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తి. ఇయ్యాల ఆయన జయంతి సందర్భంగా ఆ వీరుడి స్ఫూర్తిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మీ ఒంట్లో రక్తం మరగకుంటే, మీ నరాల్లో ప్రవహించేది నీరు అనుకోవాలి. యువతలోని ఉత్తేజం మాతృదేశం కోసం ఉపయోగపడకుంటే అది నిస్తేజమే. కాబట్టి మన దేశం స్వేచ్ఛ పొందాల్సిందే. స్వతంత్రం రావాల్సిందే. ఇందుకోసం నేను శత్రువు తూటాలకైన ఎదురొడ్డి నిలబడతాను అంటూ తెల్లదొరల పాలిట సింహ స్వప్నంలా మారిన సమర నినాదం చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీష్ వారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన ఈయన మన దేశం గర్వించదగ్గ అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా బాబ్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జులై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్ ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు. అయితే విచారణ సందర్భంగా కోర్టులో నీ పేరేంటి? అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో ఆజాద్ అని అరచి చెప్పారు. ఇక అప్పటి నుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది. దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవారు ఆజాద్. సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారత దేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించి భగత్ సింగ్, సుఖదేవ్ తదితరులకు మార్గ నిర్దేశకుడిగా మారిపోయారు. ఆజాద్ 1926లో కకోరీ ట్రైన్ దోపిడీ, అదే సంవత్సరంలో వైశ్రాయి రైలును కాల్చివేయడం, లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగ తీర్చుకోవడానికి 1928వ సంవత్సరంలో లాహోర్‌లో జె.పి. సాండర్స్‌ను హత్య చేయడం తదితర హింసాత్మక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఒకానొక దశలో ఆజాద్ బ్రిటీష్ పోలీసులకు సింహస్వప్నంలా నిలిచారు. పోలీసుల హిట్ లిస్ట్‌ను తయారు చేసుకున్న ఆయన వారిని చంపేదాకా వదిలిపెట్టలేదు. పదిహేనేళ్ల ప్రాయంలో అరెస్టయిన తరువాత బయటికి వచ్చి పోరాటంలో పాలుపంచుకున్న ఆజాద్ ఆ తరువాత తన మరణం దాకా కూడా ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. అయితే 1931, ఫిబ్రవరి 27వ తేదీన తన ఇద్దరు సహచరులను కలిసేందుకు అలహాబాదులోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు. అలసిపోయే దాకా పోరాడిన ఆయన చివరి క్షణం లో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాశారు. చివరి దాకా ఆజాద్‌ను ప్రాణాలతో పట్టుకోవాలని భావించిన బ్రిటీష్ పోలీసులకు సాధ్యంకాక చివరికి ఆయన మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. ఎవరైనా తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుచుకున్నట్లయితే ఆజాద్‌కు పట్టినగతే పడుతుందని ప్రజల్ని, ఇతర పోరాటకారులకు హెచ్చరిక జారీ చేస్తూ వారు ఆజాద్ మృతదేహాన్ని బహిరంగ ప్రదర్శనకు ఉంచారు. అయితే ఆజాద్ మరణం ప్రజల్లో మరింత పట్టుదలను పెంచి, దేశభక్తిని రగిల్చింది. పోరాటంలోకి ఉరికేలా ప్రోత్సహించింది. సాయుధ శక్తులు తమ ప్రాణాలు అర్పించినా అలుపెరుగని పోరాటం చేసినా ప్రధానంగా అహింసాయుత పోరాటంగా రూపుదాల్చిన భారత స్వరాజ్య ఉద్యమం బ్రిటీష్ వారి అరాచక పాలనను నిట్టనిలువునా కూల్చివేసింది. భారత మాతను బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి విడిపించిన ఎందరో వీరుల బలిదానం ఫలితమే నేటి మన స్వతంత్ర భారత దేశం. అయితే నేడు మన భారత దేశ జనాభా 140 కోట్లకు చేరింది.దేశ ప్రజల సగటు వయసు 29 సంవత్సరాలకు చేరుకుంది. అమెరికా, జపాన్, చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోలిస్తే అత్యంత యువ సంపన్న దేశంగా భారత్ నిలిచింది. మన దేశంలో 64% మంది యువతే ఉన్నారు. అయితే నేటి తరం యువతలో పరమత సహనం, దేశభక్తి, నైతిక విలువలు క్షీణించాయి. ఆజాద్ స్ఫూర్తితో దేశం కోసం, సమాజం కోసం ముందుకు కదలాలి. అప్పుడే ఆయన ఆశయాలకు సార్థకత. నా చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల చేతుల్లో చావను అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తన కణతకు గురిపెట్టి పేల్చుకున్నారు. ఆజాద్ పోరాడిన తీరు భారత దేశ విప్లవ చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల ఉదాహరణ.

# విజ్ఞాన ఖని రామన్


వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డే‌జాతీయ విజ్ఞాన దినోత్సవము)గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?.



విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు.

# రాజ్యాంగ శిల్పి రాజేంద్ర ప్రసాద్

భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాద్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించిన ప్రత్యేక వ్యక్తిత్వం భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ది.ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిన ఆదర్శ నేత ఆయన.1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచారు. ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 - 1963 ఫిబ్రవరి 28) భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరారు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితులు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించ బడ్డారు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసారు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నారు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నారు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందారు.1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యారు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసారు. అతని అధ్యాపకులలో జగదీష్



చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేథాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశారు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందారు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపారు. అతడు "డ్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించారు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరారు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించారు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళారు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసారు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందారు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు. 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింప బడ్డారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నారు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసారు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరారు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలొ విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపారు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశారు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టారు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు. 1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసారు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాద్యతలు స్వీకరించారు. భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించ బడింది. రాజేంద్ర ప్రసాద్ ను తొట్టతొలి రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాల నిచ్చేవారు. "హిందూ కోడ్ బిల్" చట్టం పై వివాదాల తరువాత అతను రాష్ట్ర వ్యవహారాల్లో మరింత చురుకైన పాత్రను పోషించారు. 12 సంవత్సరాల పాటు భారత రాష్ట్రపతిగా సేవలందించి 1962 న పదవీ విరమణ చేశారు.1963 ఫిబ్రవరి 28 న ఆయన రాం రాం అంటూ కన్ను మూశాడు. దేశ్ రత్న అని పిలువ బడిన ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## కబ్జా కు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గంలోని చేరువులు గత పాలకుల భూదాహానికి బలై కబ్జాకు గురై అన్యాక్రాంత మవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసాలు ఏర్పర్చడం వలన బుగర్భ జలాలు అవిరవుతున్నాయని వాటిని కాపాడవలసిన బాద్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బోయిన్ చెరువును కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కలిసి నేడు పరిశీలించారు. అక్కడి చెరువు కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు, ఈ చెరువుకు సంబం దించిన కబ్జా గురించి సమగ్రమైన రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు, కబ్జాల్లో వున్నా వారు ఎవరైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను



ఆదేశించారు. ఇక ముందు ఎవరైనా కబ్జా కు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం లోకేశ్వరం మండలం చోటుచేసుకుంది. ఏఎస్ఐ దిగంబర్ వివరాల ప్రకారం హద్గాం కు చెందిన ఇరగఇండ్ల పోశెట్టి (58) వ్యవసాయ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత ఏడూ సంవత్సరాలుగా మద్యానికి బానిసై మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య పిరవ్వ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా పుంజాల శివశంకర్ వర్ధంతి




**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల కేంద్రంలో భారత సామాజిక న్యాయ శిఖరం బీసీ రిజర్వేషన్ ప్రదాత పుంజాల శివశంకర్ ఏడవ వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపు కున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలి



**వాస్తవ నేస్తం,భీంపూర్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉంటు కష్టపడి పని చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ అషావహి ఎంపీ అభ్యర్థి అత్రం సుగుణ తెలిపారు. మంగళవారం భీంపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్రంలో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో అలానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముశ్రాన్ అహ్మద్, నాయకులు ప్రవీణ్,నరేష్ యాదవ్,షేక్ నిఖిల్,చేతన్,షేక్ ఆఫ్రోజ్,గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిఖిల్ గౌడ్ జన్మదినం వేడుకలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నిఖిల్ గౌడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్, సాయి గౌడ్, భాస్కర్, విక్రం, శ్రీనివాస్, యాదయ్య, మనీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణం కోసం రూ.50 వేల విరాళం



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ ఆలయానికి తమ వంతు సహాయంగా భక్తిశ్రద్ధతో ముందుకొచ్చి హిందుత్వాన్ని చాటుతూ వంగేటి రాజిరెడ్డి వంగేటి ప్రతాపరెడ్డి 50 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ స్వాములు శ్రీకాంత్, పని భూషణ్, రాజు గౌడ్, గ్రామస్తులు రాజేందర్ రెడ్డి, బ్రహ్మం దర్ ముదిరాజ్, పల్నాటి భాస్కర్, గోపి గౌడ్, మహేందర్ గౌడ్, నీలం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ నూతన శివాలయానికి విరాళం అందజేసిన ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా ఆ భగవంతుని కృప ఉండాలని అన్నారు.

## ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరు మన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో



మల్లేశం గౌడ్, రాజు గౌడ్, యాదయ్య, నరేష్ యాదవ్, సుధాకర్,యాదయ్య, లక్ష్మణ్, యాదగిరి, కుమర్, శ్రీనివాస్ గణేష్,మహేష్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ పరిసరాలను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు


**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధి లోని అడ్డగుట్ట లో గల పార్క్ పరిసరాలను జిహెచ్ఎంసి హారికల్చర్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ అడ్డగుట్ట కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లోగల పార్కుని పరిశీలించడం జరిగిందని పార్కు అత్యుత్తమ సౌకర్యాలతో, ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పార్కు వచ్చేలా వాతావరణం కల్పించాలని, పిల్లలు ఆడుకునేందుకు అనువుగా ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు ,వృద్దులకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ ట్రాక్ ను, పార్క్ ను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని పార్క్ ను సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస



రావు తెలియచేసారు. పార్క్ అభివృద్ధి పనుల వేగవంతం పై ప్రత్యేకదృష్టి పెట్టాలని కోరారు. చెరువుల పూడికతీత నుంచి వచ్చే మట్టిని వినియోగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మీ కాలనీ లో, బస్తీలలో గల ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, హార్టికల్చర్ దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీషర్లకు సింహస్వప్నం చంద్రశేఖర్ ఆజాద్

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి ఫిఫ్త్ ఫేజ్ జనసేన పార్టీ ఆఫీస్లో జరిగిన చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్. అనంతరం చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతదేశ యువతకు ఆదర్శం, మహనీయుడు, విప్లవవీరుడు ఉద్యమకారుల్లో గొప్పవాడు, నా చావు నా చేతుల్లో ఉంది. శత్రువుల చేతుల్లో లేదని తనకు తాను దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భరతమాత వీరపుత్రుడు చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి





జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, వేముల మహేష్ , డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినీడి ప్రసాద్ సాలాది శంకర్, జెమిని సునీల్, వెంకటేశ్వరరావు మారుతి, శేఖర్ మధు సూదన్ రెడ్డి, సుబ్బు, నామన బుల్లి రాజు శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్, బండారు వెంకటేష్, వీర మహిళలు, లక్ష్మీ శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

**బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ విస్తారక్ స్వామి కుమార్**

**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** భారతీయ జనతా పార్టీ నీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని కమిటీలను ఏర్పాటు చేయాలని బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ విస్తారక్ స్వామి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తాండూర్ మండల అధ్యక్షులు రామగౌని మహిధర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం వారి శ్రేయస్సు కోసం పనిచేస్తుందని రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని అన్నారు. ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగమిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ విస్తారక్




తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయకుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నౌనూరి సుధీర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక భరత్, మండల ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, పుట్ట కుమార్, మండల కార్యదర్శి సిద్ధం మల్లేష్, యువ మోర్చ మండల అధ్యక్షుడు మామిడి విగ్నేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం అందరికీ అందుబాటులో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేయడంతో పాటు వివిధ కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దాదాపు అన్ని కాలనీలలో పనులు పూర్తయ్యాయని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులు చేపడతామని చేపడతామన్నారు.

## బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు

**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** పట్టణంలో మార్చి 3 వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పన్నాల సదానందం తెలిపారు. మిస్టర్ ఐరన్ మ్యాన్ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా), మిస్టర్ బెల్లంపల్లి పోటీలను స్థానిక నెంబర్ 2 గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని అయన తెలిపారు. వివరాలకు 90595 40130 సెల్ నెంబర్ ను సంప్రదించాలని అయన కోరారు.

## ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**వాస్తవ నేస్తం,వైరా:** తెలంగాణ రాష్ట్రం లోనే వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారం ఎక్కువ ఉందని ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ 98 లక్షల రూపాయలు నుంచి 3 కోట్ల రూపాయలు పన్నులు టార్గెట్ నిర్ణయం ఎలా చేశారు.అని ప్రశ్నించారు, ఇంటి పన్నులు చూసి ప్రజలకు గుండె పోటు వస్తుంది అని అన్నారు, ఒకే మాదిరిగా ఉన్న నివాసాలకు 500 నుంచి 5000 వరకు బ్రహ్మణపల్లి బోడేపూడి కాలనీ గండగలపాడ లాలాపురం నిరుపేదలు నివాస గృహాలలో కొన్ని కుటుంబాలు కు ఐదు వేల రూపాయలు నుంచి పది వేల రూపాయలు ఇంటి పన్నులు జెనరేట్ అయింది అని గత సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించిన వారికి కూడా అదనపు చార్జీలు భారం వేస్తున్నారని రాంబాబు తెలిపారు వైరా మున్సిపాలిటీ 2018 లో నూతనంగా ఏర్పడిన సమయంలో ఐదు సంవత్సరాలు ఇంటి పన్నులు పెరగవు అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎమ్మార్వో

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సంగారెడ్డి మండల ఎమ్మార్వో దేవదాస్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.



# స్థానిక వార్తలు

## ఆత్మహత్యల నివారణపై శిక్షణ కార్యక్రమం




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మెదక్, సంగారెడ్డి జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులకు వసతి గృహాలలో జరిగే విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు, మానసిక ఆరోగ్యం గురించి, విద్యార్థి యొక్క భావోద్వేగాల గురించి, పరీక్షల భయం గురించి మరియు కౌమార దశలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యల గురించి ప్రముఖ సైకాలజిస్ట్ నలిని తో మంగళవారం శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఆఫీసు నందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, డాక్టర్ చక్రపాణి, డాక్టర్ మధు, మోహన్, కల్పన, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు తారాబాయి, శంకర్, గాఆఫీస్, పర్యవేక్షకులు శంకరయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ ఎంపిక పట్ల హర్ష వ్యక్తం చేసిన జర్నలిస్టులు



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్గా ఎంపికైన సూర్యాపేట జిల్లా వాసి కే శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కావడం పట్ల అనంతగిరి జర్నలిస్టులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ కార్యాలయంలో యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూములూరి సత్యనారాయణ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు కే శ్రీనివాస్ రెడ్డి గారు మీడియా అకాడమీ చైర్మన్ గా ఎంపిక కావడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోళ్ళ నరేష్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు తునగర్ సైదులు, గోపతి వినోద్, గోళ్ళ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం ఎంపీపీ అవిశ్వాసం పై స్టే




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ పైన పెట్టిన అవిశ్వాసం పై హైకోర్టు స్పందిస్తూ వారికి స్టే వచ్చింది. ఈ సందర్భంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీని నిర్వహిస్తూ కొడకంచి గ్రామం లోని ఆదినారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రమైనటువంటి జిన్నారంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. అనంతరం సోలక్ పల్లి గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు 1116 కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, గుమ్మడిదల మండల అధ్యక్షులు నర్సింగారావు, ఎంపీటీసీ జానా బాయ్, ఎంపీటీసీ లావణ్య నరేష్, దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్, జిన్నారం మండల మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, సీనియర్ నాయకులు జయప్రకాష్, నాయకులు పాల్గొన్నరు.

## కవితకు షాక్.. తప్పదా

**హైదరాబాద్ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు మరో బిగ్ షాక్ తగలనుంది. ఇటీవల సీబీఐ ఇచ్చిన నోటీసుల ప్రకారం కవిత సోమవారం సీబీఐ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ ఆమె విచారణకు రాలేనంటూ ట్విస్ట్ ఇచ్చారు. దీంతో న్యాయవిచారణకు దిగిన సీబీఐ అధికారులు.. లీగల్ అడ్వైస్తీసుకొని తదుపరి కార్యాచరణ కు దిగాలని భావిస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ తో రాజకీయంగా ఎన్నో అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కవితను ఈడీ విచారణ పేరుతో హడావుడి చేస్తే.. మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎలక్షన్స్ ఉన్న తరుణంలో ఇప్పుడు సీబీఐ నోటీసులతో హడావుడి చేయడం చర్చనీయాంశంగా మారింది.

# తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబు హటావో మున్సిపల్ బచావో అని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ. సంగారెడ్డి మున్సిపల్ లో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా తొలగిస్తూ వారి స్థానంలో సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబు సొంత బామ్మర్ది కుటుంబ సభ్యులను నల్గొండ నుంచి తీసుకొచ్చి ఇక్కడ ఉద్యోగం ఇస్తూ కొంతమంది కార్మికులను తొలగించడం చాలా దారుణమని అన్నారు. ఉద్యోగాలు పోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు రోడ్డుపాలయ్యారని గత వారం రోజుల నుండి పోరాటం చేస్తుంటే ప్రభుత్వ మాత్రం ఇప్పటివరకు ఆయన పైన చర్య తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని అలాగే అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించకపోతే రేపటి నుంచి విధులు బహిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, రాజు, మల్లేశం, శివ, పాండు, వేణు, ప్రభువు, కిరణ్, అనిల్, గణేష్, రాజు, సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం..!



జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించంది. భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి, ఏకైక ఆసియా వాసిగానూ ఇప్పటికీ ఆ రికార్డు చెక్కుచెదరలేదు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్.రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్య దేశాలకు చెందిన శాస్త్రవేత్తలకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసి.. భారత్‌కు నోబెల్ సాధించిపెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు ఆయన.సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్.. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయసైన్స్ దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స దినోత్సవం జరుపుతుంటారు. ఈ ఏడాది 'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్‌ను తీసుకున్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను, అంతర్జాతీయ రంగంలో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తుంది. జనవరి 10న కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ థీమ్‌ను విడుదల చేశారు. భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా కోసం ఈ అంశం ఎంపిక చేశారు.ఇక, 1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితాసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ 12 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించారు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి భౌతిక శాస్త్రంలో యూజీ, మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులోనూ గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.పద్దెనిమిదేళ్ల వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై రామన్ రాసిన పరిశోధనా వ్యాసాలు లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధనల పట్ల అయనకున్న అభిరుచిని గమనించిన అధ్యాపకులు ఇంగ్లాండు వెళ్లాలని సలహా ఇచ్చారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలో ఇంగ్లాండు వాతావరణానికి ఆయన ఆరోగ్యం సరిపడదని తేల్చడంతో ప్రయాణాన్ని విరమించుకున్నారు. ఆ తర్వాత ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగిగా చేరిన సీవీ రామన్ 1907లో బాధ్యతల రీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు.అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్లి పరిశోధనలు చేసేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ అశుతోష్ ముఖర్జీ.. నాటి బ్రిటీష్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రామన్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని ఆ లేఖలో సూచించారు. అయితే బ్రిటీష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్ పరిశోధనలపై పూర్తిస్థాయి సమయాన్ని వెచ్చించారు.ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఒకసారి కలకత్తాలో వీధుల్లో తిరుగుతుండగా బౌబజారు స్ట్రీట్ దగ్గర ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూశారు. ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ అమృతలాల్ సర్కార్‌ను కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందారు.రామన్ తల్లి పార్వతి అమ్మాళ్ వీణను అద్భుతంగా వాయించేవారు. అందుకే రామన్ తొలి పరిశోధనలు వయోలిన్, వీణ, మృదంగం లాంటి సంగీత వాయిద్య పరికరాలపై సాగింది. విజ్ఞాన పరిశోధనలపై తృష్ణతో ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరారు. తాను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై 1921లో లండన్‌లో ఉపన్యాసాలు ఇచ్చారు. శ్రోతల్లోని ఓ వ్యక్తి ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడవుదామని భావిస్తున్నావా అంటూహేళన చేశాడు.దీంతో రామన్‌కు పరిశోధనలపై మరింత పట్టుదల పెరిగింది. శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతివైపు మళ్లించారు. ఇంగ్లాండు నుంచి తిరిగొస్తూ ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండూ నీలిరంగులో ఉండటాన్ని ఏంతో ఆసక్తితో గమనించాడు. అప్పటిదాకా అనుకుంటున్న ట్లు సముద్రపు నీలం రంగుకు కారణం ఆకాశపు నీలిరంగు ప్రతిబింబంగా ఏర్పడటం కాదని.... సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణమని ఊహించాడు.కలకత్తా చేరుకోగానే తన ప్రాకల్పనలను నిరూపించడానికి ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణం గురించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో యువశాస్త్రవేత్తలైన కె.ఆర్.రామనాథన్, కె.యస్ .కృష్ణన్ ఆయనకు అండగా నిలిచారు. 1927 ఏడాదికి భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి పొందిన కాంప్టన్ ఎక్స్ కిరణాలు పరిశోధన నిజమైనపుడు, కాంతి విషయంలోనూ అది నిజం కావాలంటూ ఆలోచనలో పడ్డాడు.ఆ ఆలోచనే రామన్ ఎఫెక్ట్‌కు దారితీసింది. అధునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్న రామన్ అనుకున్నట్లుగానే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుందని రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించారు. ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో వెల్లడించారు.నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో రామన్ ను సత్కరించింది. రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని కేవలం రూ.200 కూడా విలువలేని పరికరాలతో దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైందని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ కొనియాడారు. ఈ పరిశోధనను గుర్తించిన రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రానికి 1930లో నోబెల్ బహుమతి ప్రధానం చేసింది. సైన్స్‌కు రామన్ చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయనకు 1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి పాటుపడ్డ సీవీ రామన్ 1970 నవంబర్ 21న కన్నుమాశారు.భారతరత్న అందుకున్న సమయంలో రామన్ చేసిన ప్రసంగం నేటి యువతకు ఎంతో ప్రేరణగా నిలుస్తుంది. 'విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు.. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి' అంటూ రామన్ చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.ఉదయాకాశం వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి.. అందుకే'విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం' అని రామన్ ఎప్పుడూ చెబుతుండేవారు. రామన్ పరిశోధనలు సైన్స్‌లో ఒక కొత్త విభాగం. రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి, శాస్త్రరంగంలోను, పారిశ్రామిక రంగంలోను కొత్తపుంతలకు దారితీసింది.రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎపెక్ట్ సిద్ధాంతం.. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని.. దానివల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు.1927లో భౌతిక శాస్త్రంలో కాంప్టన్ నోబెల్ బహుమతి పొందినప్పుడు రామన్‌లో సరికొత్త ఆశలను రేకెత్తించాయి. కాంప్టన్ ఫలితం ఎక్సరేస్ విషయంలో నిజమైనప్పుడు కాంతి విషయంలో నిజం కావాలి కదా అనే ఆలోచనలో పడ్డారు. ఆ ఆలోచనే రామన్ ఎఫెక్టుకు దారితీసింది. అధునాతనమైన పరికరాల్లేక పోయినా రామన్ తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంతోనే అడుగులు వేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు రంగు కాంతి వాయువులో ని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చుకుంటాయని తన పరిశోధనల ద్వారా రుజువు చేశారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 ఫిబ్రవరి 28న రామన్ తొలిసారిగా ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు పదార్థాల గుండా కాంతిని ప్రసరించేటప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది.. ఈ విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో శాస్త్రవేత్తలో సదస్సులో నిరూపించారు. అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్టును ఆవిష్కరించారు. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో నైట్ హుడ్ బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని, అందులో రూ.200 కూడా ఖర్చుచేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమని ప్రపంచ శాస్త్రజ్ఞు లంతా రామన్‌ను అభినందించారు.అత్యంత ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్‌ను 1924లో ఇంగ్లండ్ రాయల్ సొసైటీ సభ్యత్వం.. 1928లో సర్ బిరుదు దక్కింది. ప్రతిష్ఠాత్మకమైన ఫ్రాంక్లిన్ మెడల్ 1947లో లభించింది. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచాడు. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుంచి ఏటా జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది.

వ్యాసకర్త
– రాజమణి సైన్స్ అధ్యపకురాలు

# స్థానిక వార్తలు

# పెరిగిపోతున్న ఖర్చులు

## వచ్చే పదేళ్లలో 6 నుంచి 8 శాతం వృద్ధి



**న్యూఢిల్లీ:** భారత్ వచ్చే 10 సంవత్సరాలలో 6 నుంచి 8 శాతం స్థిరమైన వృద్ధి రేటును కొనసాగిస్తుందన్న విశ్వాసాన్ని కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్స్, ఐటీ మంత్రి మంత్రి అశ్విని వైష్ణవ్ వ్యక్తం చేశారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల అవసరాలను తీర్చడానికి భారత్ తగిన స్థానంలో ఉందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెట్టుబడిదారులకు విజ్ఞప్తి చేశారు. రైసినా డైలాగ్ 2024లో ఆయన ఈ మేరకు మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి వచ్చే ఐదేళ్లలో కేంద్రం మరింత పటిష్ట పునాదులు వేస్తుందని అన్నారు. పెట్టుబడులకు సంబంధించి కీలక మూలధనాన్ని ఆకర్షించడానికి 2047 నాటికి భారతదేశం గ్రీన్ ఎనర్జీ ఎగుమతిదారుగా మారాల్సిన అవసరం ఉందని జీ 20 షెర్పా అమితాబ్ కాంత్ ఇదే కార్యక్రమంలో అన్నారు. 'రైసినా డైలాగ్ 2024'లో కాంత్ ప్రసంగిస్తూ, నేటి ప్రధాన సవాలు వాతావరణ మార్పు అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ప్రపంచ బ్యాంక్ 'వాతావరణ బ్యాంకుగా' మారాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో, అన్ని పెట్టుబడులు పునరుత్పాదక రంగంలోకి ప్రవహిస్తాయని అంచనావేశారు. పర్యావరణానికి పెద్దపీట వేసిన దేశాతే మూలధనాన్ని ఆకర్షించగలవని ఆయన అన్నారు.

## బంగారం కొనడానికి ఇదే సూపర్ ఛాన్స్



బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి సమయం అన్నట్లు తెలుస్తుంది. మూడు రోజులగా బంగారం ధరల్లో ఎటువంటి పెరుగుదల లేదు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు పెరగడంతో బంగారం ధరల్లో మార్పులు వచ్చాయి. ఇంటర్నేషనల్ లో స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 2032 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ ఔన్స్ కు 22.50 డాలర్ల ట్రేడ్ అవుతోంది. 2024 ఫిబ్రవరి 27వ తేదీన ధరలు ఎలా ఉన్నాయంటే? బులియన్ మార్కెట్ ప్రకారం.. ఫిబ్రవరి 27న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,600గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.62,840 గా ఉంది. ఫిబ్రవరి 24న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,700తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి సోమవారం కంటే మంగళవారం రూ.110 తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,7400 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.62,930గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,590 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.62,830 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.58,090 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,370తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.57,600 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.62,840తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.57,600తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.62,840తో విక్రయిస్తున్నారు. బంగారం ధరలతో పాటు వెండి ధరలు తగ్గాయి .

**న్యూఢిల్లీ :** బిజెపి ప్రభుత్వ హయంలో ప్రజల వ్యయాలు పెరగడంతో పాటుగా ఆదాయాలు అమాంతం తగ్గిపోయాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకుంటున్నాయి. 1999-2000 నుంచి 2022-23 మధ్య కాలంలోని నెలవారి తలసరి వినియోగదారుల వ్యయాలు (ఎంపిఇసి) గణంకాలే ఇందుకు నిదర్శనం. 2012-13 నుంచి 2022-23 మధ్య కాలంలో క్రమంగా పెరిగిన ద్రవ్యోల్బణానికి తోడు వేతనాల్లో గొప్పగా పెరుగుదల లేకపోవడంతో ప్రజలు అధ్వాన్న పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వైర్ ఓ కథనం ప్రచురించింది. ఇది గత దశాబ్దంలో జీవన నాణ్యతలో అధ్వాన్నమైన తలసరి ప్రమాణంగా ఉంది. 2000-2001 నుండి 2011-12 మధ్య కాలంలో ఎంపిఇసిలో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపించింది. ఇది కుటుంబాలలో ఖర్చు చేసే శక్తిలో వేగవంతమైన పెరుగుదలను సూచించింది. ఆ తర్వాత 2011-12 నుండి 2022-23 వరకు ఎంపిఇసి పెరుగుతూనే ఉన్నప్పటికీ.. ఈ కాలంలో ఆదాయాలు అదే వేగంతో పెరగలేదు. ముఖ్యంగా కరోనా తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఎంపిసిఇల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయి. ఆర్‌బిఐ వినియోగదారుల విశ్వాస సూచీ ప్రకారం.. ధరలు పెరగడం ద్వారా జనవరి 2023 నుండి జనవరి 2024 వరకు నిర్దిష్ట వ్యవధిలో వినియోగదారుల విశ్వాసంలో తగ్గుదల చోటు చేసుకుంది. గతేడాది జనవరిలో 86.5 శాతంగా ఉన్న వినియోగదారుల విశ్వాసం.. 2024 జనవరిలో 79.5 శాతానికి పడిపోయింది. ఇందుకు ద్రవ్యోల్బణ ఒత్తిల్లే ప్రధాన కారణం. పెరుగుతున్న ధరలు వినియోగదారుల కొనుగోలు శక్తిని హరిస్తాయి. ఇది మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మందగించిన భారత ఆర్థిక వ్యవస్థలో అసమానత స్పష్టంగా కనిపిస్తోంది.



## యుద్ధాలతో ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ




**అబూదాబి :** యుద్ధాలు, అనిశ్చితి, అస్థిరతలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నా యని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) డైరెక్టర్ జనరల్ గొజి ఒకాంజో ఇవేలా అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమరేట్స్ (యుఎఇ)లో డబ్ల్యుటిఒ నిర్వహిస్తున్న ద్వై వార్షిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ప్రపంచ జనాభాలో దాదాపు సగం మందికి కొత్త సవాళ్లను తీసుకురా గలవన్నారు. ప్రస్తుతం అమెరికా సహా ఇతర దేశాలు ఒత్తిడీలను ఎదుర్కొంటున్నాయన్నారు. అహారం, ఇంధనం, ఇతర నిత్యావసరాల అధిక ధరలు ప్రజల జేబునకు చిల్లులు పెడుతున్నాయని.. ఇవి భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. "పతిచోటా ప్రజలు భవిష్యత్తు గురించి ఆతృతగా ఉన్నారు. ఇది ఈ సంవత్సరం బ్యాలెట్ బాక్స్ వద్ద తేలనుంది." అని పేర్కొన్నారు. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా భారత్‌లోనూ సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలోనే గొజి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో సబ్సిడీల రద్దుపైన కూడా చర్చించారు. సినిమాలు, వీడియోగేమ్స్ తదితర డిజిటల్ మీడియాపైనా అధిక పన్నులను వేయకూడదని సూచించింది. పలు వ్యవసాయ రంగ సమస్యలపైనా చర్చించారని సమాచారం. కాగా.. ఇజ్రాయిల్, గాజా యుద్ధంపై గొజి ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. కానీ.. ఎర్ర సముద్రంలో నెలకొన్న ఆందోళనల వల్ల ద్రవ్యోల్బణం ఒత్తిడిలు నెలకొనవచ్చన్నారు. కరోనా నుంచి బయటపడుతున్న వేళ 2022 మధ్య నాటికి ప్రపంచం చాలా కఠిన ఇబ్బందులను ఎదుర్కొంటుందని భావించామని.. కానీ ఉక్రెయిన్ యుద్ధంతో మరింత కఠిన సమయంలో ఉన్నామని పేర్కొన్నారు.

## భవిష్యత్ భారత్‌దే



**న్యూఢిల్లీ:** భవిష్యత్ వృద్ధికి సంబంధించి మిగతా దేశాలన్నింటితో పోలిస్తే భారత్ అత్యంత మెరుగైన స్థితిలో ఉందని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్‌సీ భార్గవ వ్యాఖ్యానించారు. భారత్ ముందుకు సాగాలంటే కాలం చెల్లిన చట్టాలు, నిబంధనలు, విధానాలను వదిలించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాలు.. వృద్ధి సాధన గురించి ఇథమిత్థంగా అంచనా వేయలేని నిర్దిష్ట స్థాయికి చేరాయని భార్గవ చెప్పారు. అక్కడి ప్రజలు మరింత విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నప్పటికీ పని చేయాలన్న స్ఫూర్తి తగ్గిందని ఆయన తెలిపారు. మరోవైపు, మన వారు తమ భవిష్యత్తుతో పాటు తమ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తును కూడా గణనీయంగా మెరుగుపర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నారని భార్గవ చెప్పారు. ఇదే కసి భారత్‌ను ముందుకు తీసుకెడుతోందని ఆయన వివరించారు. 2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరగలదా అనే ప్రశ్నకు స్పందిస్తూ మనం కాలం చెల్లిన విధానాలన్నింటినీ వదిలించుకోవాల్సి ఉందన్నారు. ఇక, తమ సంస్థ ముందు నుంచి పొదుపుగా వ్యవహరిస్తూ వస్తోందని, అందుకే వ్యాపార విస్తరణ కోసం ఎవరిపైనా ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం లేకుండా అంతర్గత నిధులనే వినియోగించుకుంటున్నామని భార్గవ చెప్పారు. మారుతీ సుజుకీ చిన్న పట్టణాల్లో సర్వీస్ కేంద్రాలను విస్తరిస్తోంది. ఇందుకోసం 75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కాంపాక్ట్ నెక్సా సర్వీస్ వర్క్‌షాప్స్ ఏర్పాటు చేస్తోంది. తెలంగాణలోని నిర్మల్‌సహా హర్యానా, పశ్చిమ బెంగాల్, గుజరాత్, తమిళనాడులో మొత్తం ఆరు కేంద్రాలను ప్రారంభించింది.



### సెంచరీలతో కదం తొక్కిన 10, 11 నెంబర్ బ్యాటర్లు..

## తమిళ తంబీలు ఫుల్ హ్యాపీ!

**రంజీలలో సంచలనం**

దేశవాళీ క్రికెట్‌లో భాగంగా జరుగుతున్న రంజీ ట్రోఫీ - 2024లో సంచలనం నమోదైంది. ముంబై - బరోడా మధ్య జరుగుతున్న క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో ముంబై పది, పదకొండో నెంబర్ బ్యాటర్లు సెంచరీలతో సరికొత్త చరిత్ర సృష్టించారు. బరోడాతో మ్యాచ్‌లో భాగంగా రెండో ఇన్నింగ్స్‌లో పదో నెంబర్ బ్యాటర్ తనూశ్ కొటియాన్ (129 బంతుల్లో 120 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), తుషార్ దేశ్‌పాండే (129 బంతుల్లో 123, 10 ఫోర్లు, 8 సిక్సర్లు) లు సెంచరీలతో కదం తొక్కారు. ఈ ఇద్దరూ కలిసి ఆఖరి వికెట్‌కు ఏకంగా 232 పరుగులు జోడించడం గమనార్హం. దేశ్‌పాండే.. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న విషయం తెలిసిందే. గత సీజన్‌లో అతడు చెన్నై విజయాలలో కీలకపాత్ర పోషించాడు.

**1946 తర్వాత ఇప్పుడే..**

రంజీ క్రికెట్‌లో 10, 11వ నెంబర్ బ్యాటర్లు సెంచరీలు చేయడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1946లో చందు సర్వతె (124 నాటౌట్), షుటె బెనర్జీ (121)లు ఈ ఘనత అందుకున్నారు. అంతేగాక ఆఖరి వికెట్‌కు ఇన్ని పరుగులు జోడించడం కూడా ఇదే రికార్డు. కొటియాన్.. 115 బంతుల్లోనే మూడంకెల స్కోరును పూర్తిచేశాడు. మరోవైపు 112 బంతుల్లోనే దేశ్‌పాండే సెంచరీని అందుకున్నాడు. ఈ ఇద్దరికీ ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో ఇదే తొలి శతకం కావడం విశేషం. మరికొద్దిరోజుల్లో ఐపీఎల్ %--% 2024 ప్రారంభమవనుండగా దేశ్‌పాండే సెంచరీతో చెలరేగడంతో తమిళ తంబీలు ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. తమ బ్యాటింగ్ లైనప్ లోతు మరింత పెరిగిందని వాళ్లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఇద్దరూ దంచికొట్టడంతో రెండో ఇన్నింగ్స్‌లో ముంబై.. 569 పరుగుల భారీ స్కోరు సాధించింది.

## 33 బంతుల్లోనే వంద..

### టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన నమీబియా చిచ్చరపిడుగు



పవర్ హిట్టర్ల విధ్వంసాలకు కేరాఫ్ అయిన పొట్టి క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. నమీబియా చిచ్చరపిడుగు జాన్ నికొల్ లొఫ్టీ ఈటన్ ఫాస్టెస్ట్ సెంచరీ బాదాడు. 33 బంతుల్లోనే సెంచరీ కొట్టిన అతడు పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన శతకం సాధించాడు. నేపాల్‌తో జరుగుతున్న మొదటి టీ20లో జాన్ నికొల్ వీర బాదుడు బాదాడు. 36 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సర్లతో 101 రన్స్ చేశాడు. తద్వారా రెండు నెలల క్రితం నేపాల్ క్రికెటర్ కుశాల్ మల్లా నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. ఆసియా గేమ్స్‌లో భాగంగా మంగోలియాపై కుశాల్ 34 బంతుల్లో శతకంతో ఔరా అనిపించాడు. ఇప్పుడు జాన్ నికొల్ తానేమీ తక్కువ కాదంటూ వీరబాదుడుతో ఆ రికార్డును ఊదిపారేశాడు. నికొల్ ఉతికారేయడంతో నమీబియా జట్టు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 204 రన్స్ కొట్టింది.

# స్పోర్ట్స్

## రంజీ సెమీస్ బెర్తులు ఖరారు.. ఆ నాలుగు జట్లు ఇవే..



దేశవాళీలో ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ తుది అంకానికి చేరుకున్నది. ముంబై - బరోడా మధ్య కొద్దిసేపటి క్రితమే మ్యాచ్ డ్రా గా ముగిసిన నేపథ్యంలో సెమీస్‌లో ఆడబోయే నాలుగు జట్లూ తమ బెర్తులను ఖాయం చేసుకున్నాయి. క్వార్టర్స్‌లో విదర్భ - కర్నాటక, ముంబై - బరోడా, సౌరాష్ట్ర - తమిళనాడు, మధ్యప్రదేశ్ - ఆంధ్రలు తలపడ్డాయి. ఈ 8 జట్లలో కర్నాటక, బరోడా, సౌరాష్ట్ర, ఆంధ్రలు క్వార్టర్స్‌లోనే ఇంటిబాట పట్టాయి. డిఫెండింగ్ ఛాంపియన్ సౌరాష్ట్రను ఓడించిన తమిళనాడు.. తొలి సెమీస్ బెర్తను ఖాయం చేసుకోగా విజయానికి అత్యంత చేరువగా వచ్చి నాలుగు పరుగుల తేడాతో ఆంధ్రాను ఓడించిన మధ్యప్రదేశ్ సెమీస్‌కు వెళ్లిన రెండో జట్టు. ఇక నేడు కర్నాటకను 127 పరుగుల తేడాతో ఓడించిన విదర్భ సెమీస్‌లోకి ప్రవేశించగా బరోడాతో మ్యాచ్ డ్రాగా ముగియడంతో ముంబై జట్టు సెమీస్ గడపతొక్కింది. తొలి ఇన్నింగ్స్ లీడ్ కారణంగా ముంబై.. సెమీస్‌కు అర్హత సాధించింది. ముంబై - బరోడా మ్యాచ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన ముంబై 384 పరుగులు చేయగా బరోడా 348 పరుగులకే ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 569 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం బరోడా.. 30 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది.

**సెమీస్‌లో ఎవరు..? ఎవరితో..?**


మార్చి 02 నుంచి 06 దాకా సెమీఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో భాగంగా తొలి సెమీస్‌లో మధ్యప్రదేశ్ జట్టు.. విదర్భతో తలపడనుంది. రెండో సెమీస్‌లో ముంబై.. తమిళనాడును ఢీకొంటుంది. ఈ రెండు మ్యాచ్‌లకు బీసీసీఐ ఇంకా వేదికలను ప్రకటించాల్సి ఉంది. సెమీస్ గెలిచిన రెండు జట్లు.. మార్చి 10 నుంచి 14 దాకా సాగే ఫైనల్‌లో తాడో పేడో తేల్చుకుంటాయి.

# వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు

సమంత తెలుగుతెరకు పరిచయమై నిన్నటికి సరిగ్గా పధ్నాలుగేళ్లు. 14ఏళ్ల క్రితం అదే రోజున 'ఏ మాయ చేశావే' విడుదలైంది. అందులో సమంతను చూసి యువతరం హృదయాలు బరువెక్కాయి.అయితే.. తను తెలుగు సినిమాను ఏలుతుందని మాత్రం అప్పుడు ఎవరూ ఊహించలేదు. తొలి సినిమాలో క్లాస్‌గా కనిపించిన సామ్.. కాలక్రమేణ మాస్ హీరోయిన్‌గా వెండితెరపై మెరుపులు మెరిపించింది. ముఖ్యంగా 'రంగస్థలం'లో తాను నటించిన రామలక్ష్మి పాత్ర అయితే.. నెక్ట్స్ లెవల్. కెరీర్ 14ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను నటించిన పాత్రల గురించి అభిమానులతో ముచ్చటించారు సామ్. రామలక్ష్మి పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'ఆ పాత్రకు నన్ను అనుకోగానే సుకుమార్ టీమ్‌లోనే చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారట. ఎందుకంటే రామలక్ష్మి పల్లెటూరి అమ్మాయి. నేను అప్పటివరకూ చేసిన పాత్రలన్నీ రామలక్ష్మికి పూర్తి భిన్నమైనవి. రామలక్ష్మి మాటతీరు.. ఆటిట్యూట్ అంతా భిన్నంగా ఉంటాయి. అందుకే వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు. కానీ సుకుమార్ చూశారు. కాబట్టే ప్రపంచం చూసింది. అందరూ మెచ్చుకున్నారు కూడా. డీ గ్లామరైజ్డ్ కేరక్టరే అయినా.. రామలక్ష్మిలో ఏదో తెలియని అందం. నన్నడిగితే నా మిగతా కేరక్టర్లకంటే రామలక్ష్మే అందగత్తె' అంటూ చెప్పుకొచ్చింది సామ్.



# దేవర కోసం ఆయనొస్తున్నాడు



ఈపాటికి 'దేవర' సినిమా రిలీజ్ కౌంట్ డౌన్ నడుస్తుండాలి. ముందు ప్రకటించినట్లే ఏప్రిల్ 5న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి టీం శతవిధాలా ప్రయత్నించింది కానీ..ఈ చిత్రంలో విలన్ పాత్ర చేస్తున్న సైఫ్ అలీ ఖాన్ షూటింగ్ సందర్భంగా గాయపడి ఆసుపత్రి పాలవడంతో షెడ్యూళ్లన్నీ తలకిందులయ్యాయి. ఆయన నెల రోజులకు పైగా షూటింగ్‌కు వచ్చే పరిస్థితి కనిపించలేదు. దీంతో ఎన్టీఆర్ సహా అందరు ఆర్టిస్టుల డేట్లూ వృథా అయ్యాయి. మళ్లీ అందరినీ ఒక చోటికి చేర్చి కాంబినేషన్ సీన్లు తీయాలంటే ఎంతో ప్రయాసతో కూడుకున్న పని. అందుకే సినిమాను అనుకున్న దాని కంటే చాలా ఎక్కువ రోజులు వెనక్కి తీసుకెళ్లారు. ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబరు 10న రిలీజ్ చేయడానికి నిర్ణయించిన సంగతి తెలిసిందే. సైఫ్ అందుబాటులో లేకుండా పోయాక పెద్దగా షూటింగ్ చేయలేదు దేవర టీం. ఐతే సైఫ్ వేగంగా కోలుకుంటున్న సైఫ్ త్వరలోనే 'దేవర' కోసం అందుబాటులోకి రానున్నాడు. మార్చి రెండో వారంలో ఆయన షూటింగ్‌కు హాజరవుతాడని తాజా సమాచారం. ప్రస్తుతం ఇంట్లో ఉండి విశ్రాంతి తీసుకుంటున్న సైఫ్.. త్వరలోనే పూర్తి ఫిట్‌గా తయారవుతాడట. ఆయన కాంబినేషన్లో మేజర్ సీక్వెన్సులు తీయడానికి టీం షెడ్యూళ్లు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మే-జూన్ మధ్య 'దేవర' చిత్రీకరణ మొత్తం పూర్తవుతుందని తెలుస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు భారీగానే చేయాల్సి ఉండడం.. పాన్ ఇండియా స్థా యిలో రిలీజ్ ప్లాన్ చేయడంతో ఏ హడావుడి లేకుండా అన్ని కార్యక్రమాలూ పూర్తి చేసు కుని అక్టోబర్లో సినిమాను రిలీజ్ చేయాలనుకుం టు న్నారు. 'దేవర'ను రెం డు భాగాలుగా విడుదల చేయ నున్న సంగతి తెలిసిందే. కొరటాల శివ దర్శక త్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఆయన మిత్రుడు మిక్కిలినేని సుధాకర్‌తో కలిసి తారక్ అన్నయ్య నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మిస్తున్నాడు.




# బాబాయ్ తేదీ మీద అబ్బాయ్ కన్ను

పవన్ కళ్యాణ్ ఓజి సెప్టెంబర్ 27 విడుదలవుతుందని నిర్మాతలు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. డివివి దానయ్య ఇటీవలే ఓ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎన్నికలు కాగానే పవన్ ఓ ఇరవై రోజులు కాల్ షీట్లు ఇస్తే షూటింగ్ మొత్తం పూర్తి చేస్తామని అనుకున్న డేట్ కే వస్తామని చెప్పడం వీడియోగానూ బయటికి వచ్చింది. అయితే ప్యాన్ ఇండియా సినిమాలు ఖచ్చితంగా మాట మీదే ఉండే పరిస్థితులు లేవని గత నాలుగైదు సంవత్సరాలుగా ఋజువవుతూనే ఉంది. అలాంటప్పుడు ఓజి మాత్రమే కట్టుబడి ఉంటుందని ఎలాంటి గ్యారెంటీ లేదు. అందుకే ప్లాన్ బి సిద్ధమవుతోందని ఇన్ సైడ్ టాక్.దాని ప్రకారం ఒకవేళ ఓజి కనక తప్పుకునే సంకట స్థితి వస్తే దాని స్థానంలో గేమ్ ఛేంజర్ తేవాలనే ఆలోచనలో నిర్మాత దిల్ రాజు ఉన్నట్టు సమాచారం. ఎలాగూ ఇండియన్ 2 మేలో వస్తుందని చెన్నై వర్గాలు నొక్కి చెబుతున్నాయి కాబట్టి శంకర్ ఈ మార్పుకి పెద్దగా అభ్యంతరం చెప్పకపోవచ్చు. ఎందుకైనా మంచిది షూట్ కాగానే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా చేసి ఆగస్ట్ కల్లా ఫస్ట్ కాపీ సిద్ధం చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిసింది. ఇదంత తేలిక కాదు. తమన్ రీ రికార్డింగ్, ఆడియో సాంగ్స్ లాంచ్, టీజర్ ట్రైలర్ ఈవెంట్లు ఇలా ముందస్తు ప్లానింగ్ బోలెడు అవసరం ఉంటుంది. ప్రస్తుతానికి ఇది గాసిప్ గానే తిరుగుతోంది.




# మీరు లేకపోతే నేను లేను

'మీరు లేకపోతే నేను లేను' అంటూ తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రముఖ నటి రాశీఖన్నా. ఈమె, బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా కలసి నటించిన చిత్రం 'యోధ'. సాగర్ అంబ్రే, పుష్కర్ ఓఝూ సంయుక్తంగా తెరకెక్కించారు. మార్చి 25న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాశీ, సిద్ధార్థ్ పాల్గొని, సందడి చేశారు. షూటింగ్స్ పరంగా టాలీవుడ్, బాలీవుడ్‌లో తేడా ఏం గమనించారని ఓ విలేకరి ప్రశ్నించగా రాశీ సమాధానమిచ్చారు. హీరోయిన్‌గా నటించిన తన తొలి తెలుగు సినిమా 'ఊహలు గుసగుసలాడే' గుర్తు చేసుకుంటూ ప్రేక్షకులకు థ్యాంక్స్ చెప్పారు. 'నా మాతృభాష హిందీ కాబట్టి అక్కడ నటించడం కష్టమనిపించలేదు. తెలుగులోనూ కంఫర్ట్ ఫీలయ్యా. నేనిలా ఉండడానికి ఓ కారణం తెలుగు ఆడియన్సే. నేను నా కెరీర్‌ని ప్లాన్ చేసుకోలేదు. అందుకే దాదాపు పదేళ్ల తర్వాత బాలీవుడ్‌లో నటించా. 'యోధ' స్క్రిప్టు విన్న వెంటనే నచ్చింది" అని రాశీ పేర్కొన్నారు. "నాకు తెలుగు దర్శకులు, హీరోలంటే అభిమానం. వారి నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉంటా. తెలుగు చలనచిత్ర పరిశ్రమ ది బెస్ట్. డైరెక్టర్ రాజమౌళితో కలిసి పనిచేయాలనుంది" అని సిద్ధార్థ్ మనసులో మాట బయటపెట్టారు.

# సైలెంట్‌గా హింట్ ఇస్తున్న రష్మిక

## త్వరలో గుడ్ న్యూస్ చెబుతుందా?

రష్మిక పేరు చెప్పగానే టక్కున గుర్తొచ్చే మరో పేరు విజయ్ దేవరకొండ. ఏ ముహుర్తాన వీళ్లిద్దరూ కలిసి 'గీతగోవిందం' సినిమా చేశారో గానీ అప్పటినుంచి ప్రేమ అనే పుకార్లు షికారు చేస్తూనే ఉన్నాయి. ఇది కాదన్నట్లు చాలాసార్లు విజయ్-రష్మిక కలిసి టూర్స్ వేయడం, ఆ ఫొటోలేమో వైరల్ కావడం లాంటివి జరుగుతూనే ఉన్నాయి. తాజాగా విజయ్ దేవరకొండ లాంటి భర్త కావాలనే అర్థమొచ్చేలా ఉన్న ఓ ట్వీట్?కి రష్మిక రిప్లై ఇవ్వడం ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. 'గీతగోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించిన విజయ్-రష్మిక.. ఆ తర్వాత మాత్రం మూవీ చేయడం కాదు కదా బయటకూడా కలిసి కనిపించేవాళ్లు కాదు. అయినా సరే వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకుంటారని రూమర్స్ ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. మొన్నీమధ్య కూడా వీళ్లిద్దరూ ఫిబ్రవరిలో నిశ్చితార్థం చేసుకుంటారని ఓ న్యూస్ వైరల్ అయింది. తర్వాత విజయ్ దేవరకొండ టీమ్ క్లారిటీ ఇవ్వడంతో అది కేవలం రూమర్ మాత్రమే అని తేలిపోయింది. సరే ఇదంతా పక్కనబెడితే తాజాగా ఓ ఫ్యాన్ పేజీలో.. 'రష్మికకు భర్త కావాలంటే ఎలాంటి క్వాలిటీస్ ఉండాలో తెలుసా? అని ప్రశ్న వేశారు. అలానే సమాధానం కూడా చెప్పారు. రష్మిక భర్త విజయ్‌లా ఉండాలి, అంటే వెరీ డేరింగ్ (చాలా ధైర్యం)గా ఉండాలి. మేం రష్మికని క్వీన్ అని పిలుస్తాం, ఇకపోతే ఈమె భర్తని కింగ్ అని అంటాం' అని రాసుకొచ్చారు. దీనికి రిప్లై ఇచ్చిన రష్మిక.. 'అవును ఇది నిజమే' అని రాసుకొచ్చింది. అయితే ఫ్యాన్ పేజీలో చేసిన ట్వీట్ లో విజయ్ అని తొలుత చెప్పారు తర్వాత దీన్ని కవర్ చేస్తూ వెరీ డేరింగ్ అని రాసుకొచ్చారు. రష్మిక గురించి మాట్లాడుతూ విజయ్ అని ట్వీట్ చేస్తే ఎవరైనా సరే విజయ్ దేవరకొండ అనే అనుకుంటారు. ఈ ట్వీట్ బట్టి చూస్తుంటే పరోక్షంగా తనకు విజయ్ దేరవకొండ లాంటి భర్తనే కావాలని హింట్ ఇస్తున్నట్లు ఉంది. అలానే పెళ్లి గురించి పెద్దగా మాట్లాడని రష్మిక.. ఈ ట్వీట్ చేయడం బట్టి చూస్తుంటే త్వరలో గుడ్ న్యూస్ చెప్పేస్తుందేమో అనిపిస్తుంది.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com